# విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 27 ఆగస్టు 2025 8 పేజీలు


## వైద్యుల నిర్లక్ష్యానికి
# చిన్నారుల బలి!

- విజయవాడలో దారుణం
- వైద్యం వికటించి ఇద్దరు చిన్నారుల మృతి
- అధునాతన వైద్యం పేరుతో లక్షల్లో దోపిడీ
- ఆందోళనలో ప్రజలు
- ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

ప్రైవేటు ధనదాహానికి రెండు నిండుప్రాణాలు బలయ్యాయి... డబ్బు సంపాదనే ధ్యేయంగా విలువలకు తూట్లు పొడిచి లక్షల్లో ఫీజులు తీసుకుని నిర్లక్ష్యంగా వైద్యం అందించడంతో రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.. తమ చిన్నారుల ఆరోగ్యమే ధ్యేయంగా అందినకాడికి అప్పులు తెచ్చి చిన్నారులను ఆసుపత్రిలో చేర్చితే తమ చిన్నారులు చనిపోయేందుకు ఆసుపత్రి సిబ్బంది కారకులయ్యారని తల్లిదండ్రులు విలపిస్తున్నారు...

**విశాలాంధ్ర-విజయవాడ:** నగరంలోని ప్రముఖ ఓ ప్రముఖ ప్రైవేటు హాస్పటల్ బలి తీసుకుంది. మెరుగైన వైద్యం హాస్పటల్‌లో చేరితే ఎటువంటి కనికరం లేకుండా ముందు డబ్బు పెట్టు ఆ తరువాత వైద్యం అంటూ యాజమాన్యం వ్యవహరించిన తీరు దుర్మార్గం. వివరాల్లోకి వెళితే పాత ఆర్ఆర్‌పేటకు చెందిన ఓ దంపతులకు చెందిన రెండు సంవత్సరాల పాపకు జ్వరంతో బాధపడుతుండటంతో మెరుగైన వైద్యం కోసం ఈ నెల 19వ తేదీన నగరంలోని సత్యనారాయణపురంలోని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో చేర్పించారు. కేవలం జలుపు, జర్వంతో బాధపడుతున్న చిన్నారిని వివిధ సమస్యలు పేరుతో వారం రోజులు హాస్పటల్‌లోనే ఉంచి వైద్యం అందిస్తున్నారు. ఈ క్రమంలో వివిధ టెస్టులు, మందులు, రోజువారీ పలు చార్జీలు పేరుతో దాదాపుగా రూ. 12 లక్షలు హాస్పటల్ ఫీజులు చెల్లించాలని హాస్పటల్‌వారు తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి చేశారు. చేసేదిలేక తమ కుమార్తె ఆరోగ్యమే ముఖ్యంగా భావించి దోరికచోటల్లా డబ్బులు తీసుకుని హాస్పటల్‌కు చెల్లించారు. లక్షల్లో డబ్బులు వసూవులు చేసినవారు ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు అందించాల్సిన బాధ్యత వైద్యులపై -మిగతా 2 లో ...

# ఆర్బీఐ నిబంధనల మేరకు రుణాలు

## ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ జేవీ సత్యనారాయణమూర్తి

**విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా :** ఆర్బీఐ నిబంధన మేరకు తమ బ్యాంకు ఖాతాదారులకు ఇతోదికంగా రుణాలు అందజేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ది విశాఖపట్నం కోపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంకు ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభ్యుల పిల్లల విద్య ప్రతిభా పురస్కార ప్రధానోత్సవ సభలో జేవీ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా -మిగతా 2 లో ...

## బషీర్‌బాగ్ స్ఫూర్తితో
# 28న మరో విద్యుత్ ఉద్యమం

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** విద్యుత్ అమరవీరుల సంస్కరణ కార్యక్రమం ఈ నెల 28న ఉదయం 10 గంటలకు గుంటూరు లాడ్జి సెంటర్ వద్ద నిర్వహించబడుతుందని వామపక్ష నాయకులు తెలిపారు. మంగళవారం బ్రాడీపేట సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఐ, సీపీఎం, నగర కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, కె.నళినికాంత్ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐ ఎంఎల్, ఎంసీపీఐ(యూ) నాయకులు నరసింహారావు, కోటయ్య, నాగలక్ష్మి మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం విద్యుత్ ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమంలో ఆగస్టు 28న బషీరాబాగ్‌లో ప్రభుత్వం జరిపిన దమనకాండకు విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి మరణించారని, వందలాది మంది గాయాలు పాలయ్యారని తెలిపారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ అదనపు చార్జీల భారాన్ని కొనసాగిస్తూ, భారాలు పెంచే స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ, వైసీపీలు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన -మిగతా 2 లో ...

## సులభతర వాణిజ్యంపై
# అవగాహన కల్పించాలి

### కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు, అంతర్గత వ్యాపారాల ప్రోత్సాహక శాఖ ద్వారా వ్యాపార సంస్కరణల ప్రణాళిక కింద పరిశ్రమలు నెలకొల్పిన వ్యాపారవేత్తలతో సర్వే నేరుగా చేస్తుందని జిల్లాలో 21 ప్రభుత్వ శాఖలు 2,150 సేవలు అందిస్తున్నాయన్నారు. అందులో ఔట్‌రీచ్‌పై సంబందిత వినియోగదారులు 2,089 మందికి అవగాహక కల్పించారని, మిగిలిన వారిలో ముఖ్యంగా మచిలీపట్నం, పెడన, వైఎస్ఆర్ తాడిగడప, గుడివాడ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న వ్యాపారవేత్తలకు అవగాహన కల్పించాల్సి ఉందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో మంగళవారం మధ్యాహ్నం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, -మిగతా 2 లో ...

# ప్రతిమలకు ప్రపంచ రికార్డు

- ప్రతిష్టాత్మకంగా 7,730 ప్రతిమలు తయారీ
- కొత్త రికార్డు సొంతం చేసుకున్న ఎన్టీఆర్ జిల్లా
- ప్రతిఒక్కరికీ పర్యావరణంపై బాధ్యతను తెలియజెప్పేందుకు దోహదం
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్

**విశాలాంధ్ర-విజయవాడ:** పర్యావరణహిత గణేష్ చతుర్థిని జరుపుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు సరికొత్త ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. 5వేలు పర్యావరణహిత మట్టి ప్రతిమల తయారీని లక్ష్యంగా నిర్దేశించుకోగా 7,730 ప్రతిమల తయారీతో రికార్డును కైవసం చేసుకుంది. గతంలో మహారాష్ట్రలో 4,464 ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదుకాగా మంగళవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం కొత్త రికార్డును లిఖించినట్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యూబీఆర్-లండన్) భారత దక్షిణాది జాయింట్ సెక్రటరీ డా. యు.ఇలియాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొని రికార్డు సాధించినందుకు సర్టిఫికెట్‌ను, పతకాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

# నిర్లక్ష్యానికి చిన్నారుల బలి!

ఉన్న, పరిశీలనలో ఉంచామని తరువాత చెబుతామని ఎప్పటికప్పుడు దాట వేస్తున్నారు. మెరుగైన వైద్యం అందిస్తున్నామని తమ వంతు కృషి చేస్తున్నామని డాక్టర్లు చెబుతూ కాలయాపన చేశారు. చిన్నారి ఆరోగ్యంగా రోజురోజుకు క్షీణిస్తున్న తల్లిదండ్రులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. చివరికి లక్షల్లో డబ్బులు తీసుకున్నా నామాత్రంగా వైద్యం అందించడంచారు. దీంతో వైద్యం వికటించి ఓ చిన్నారి మంగళవారం చికిత్స పొందుతూ ప్రాణం విడిచింది. చిన్నారికి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో చనిపోయిందని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. మెరుగైన వైద్యం అందిస్తున్నామని నమ్మబలికి డబ్బులు తీసుకుని సరైన వైద్యం చేయకుండా వైద్యం అందించడంతో తన కుమార్తెను డాక్టర్లు అన్యాయంగా చంపారని తల్లిదండ్రులు లబోదిబోమంటూ గుండెలు బాధుకున్నారు. మరోవైపు వన్‌టౌన్‌కు చెందిన ఓ గర్భిణి డెలివరీ కోసం ఇదే ఆసుపత్రిలో చేరింది. మెరుగైన చికిత్స నిమిత్తం సుమారుగా రూ.5లక్షలు కట్టించున్నారు. సరైన వైద్యం అందించకోవడంతో ప్రసవం అయిన తరువాత ఆ తల్లి బిడ్డను కోల్పోయింది. వివిధ టెస్టులు, బిల్లులు పేరుతో లక్షలు రూపాయిలు వసూలు చేశారు. మెరుగైన వైద్యం అందించకుండా డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో తమ బిడ్డను కోల్పోయామని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా మంగళవారం ఇద్దరు చిన్నారులు మృతి చెందారు.

ఆసుపత్రి సిబ్బంది నిర్వాహకంతోనే తమ బిడ్డలను కోల్పోయామని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇరువురి చిన్నారులు తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రి ఎదుట బైటాయించి ఆందోళన చేపట్టారు. సమస్య తీవ్రమవుతున్న క్రమంలో యాజమాన్యం దిగివచ్చి ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులను, బంధువులతో తప్పు తమదికాదని, సమస్య తీవ్రమవటంతో చిన్నారులు చనిపోయారని ఆసుపత్రి యాజమాన్యం సర్దిచెప్పడానికి ప్రయత్నించారు. తల్లిదండ్రులు, బంధువులు ససేమిరా ఒప్పుకోకపోవడంతో చేసేదిలేక హాస్పటల్‌కు చెల్లించి డబ్బులు మొత్తం తిరిగి ఇస్తామని హాస్పటల్ యాజమాన్యం చెప్పడంతో కొంతసేపటికి ఆందోళన విరమించారు.

# ఆర్బీఐ నిబంధనల మేరకు రుణాలు

పాల్గొని ప్రసంగించారు. దేశంలో మరి ఎక్కడ లేని విధంగా తమ బ్యాంకు సభ్యుల వైద్య, ఆరోగ్య సంక్షేమం కోసం బ్యాంకు లాభాల్లో కొంతమేర ఖర్చు చేస్తున్నామని అన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని సమస్యలను అధిగమించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని సిబ్బందికి, సభ్యులకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు రూ.71 కోట్ల మేర మిగులు సాధించిందని చెప్పారు. ఏడాది ఇప్పటివరకు రూ.8600 కోట్ల మేర బ్యాంకు వ్యాపార లావాదేవీలు నిర్వహించిందన్నారు. నరసరావుపేట బ్రాంచ్ ఇప్పటివరకు రూ.7.19 కోట్లు మేర రుణాలు అందజేసి, రూ.4.18 కోట్లు డిపాజిట్ సేకరించిందన్నారు. ఇంకా మెరుగైన సేవలందించి రానున్న ఏడాదికి రూ.20 కోట్ల మేర రుణాలు అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. బ్యాంకు వార్షికోత్సవ సందర్భంగా పదవ తరగతిలో 543 మార్కులు సాధించిన షేక్ రూబీనా పర్వీన్, ఇంటర్మీడియట్‌లో 596 మార్కులు సాధించిన అరవపల్లి నాగ ప్రదీప్, 553 మార్కులు సాధించిన యన్నం శ్రీజా రెడ్డిలకు ప్రతిభ పురస్కారాలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్లు చిన్నం కోటేశ్వరరావు, చుక్కపల్లి రామారావు, నన్నపనేని అంజయ్య, పి.మల్లికార్జునరావు, ఆడిటర్ చేకూరి సాంబశివరావు, ఏంఏఎం కాలేజీ డిప్యూటీ చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, బ్యాంకు సీఈవో ఎం.గణేష్ కుమార్, జోనల్ మేనేజర్ ఎన్ఎస్ఆర్ మూర్తి, పాలకవర్గ సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# బషీర్‌బాగ్ స్ఫూర్తితో 28న మరో విద్యుత్ ఉద్యమం

విద్యుత్ సంస్కరణలను ఆమోదిస్తూ ప్రజలపై భారాలు మోపేందుకు ఆమోదం తెలపటం దుర్మార్గమని అన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు పెంపుకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు జరిపిన మహోద్యమం కారణంగా 15 సంవత్సరాల తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంపుకు ప్రయత్నించలేదని తెలిపారు. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు ఈ నెల 28న ప్రతిజ్ఞా కార్యక్రమం చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు విరిగినేని వెంకటేశ్వర్లు, మొహమ్మద్ జైద్, వామపక్ష నాయకులు ముత్యాలరావు, కోటేశ్వరరావు, ఖాశింషహీద్ తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రామీణ అవగాహన పని అనుభవం'

**విశాలాంధ్ర-ఘంటసాల :** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారి ఆధ్వర్యంలో సామాజిక కళాశాల విద్యార్థినీలు మంగళవారం ఘంటసాల గ్రామంలోని రామాలయం దగ్గర గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా ఘంటసాల గ్రామ నమూనా పటంను చిత్రీకరించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి సుధారాణి సందర్శించి విద్యార్థినీల ద్వారా ఆ గ్రామీణ మూలపటం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించడం జరిగింది.

# ప్రతిమలకు ప్రపంచ రికార్డు

విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పర్యావరణంపట్ల బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులతో పాటు ఉచితంగా కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతోందని ఇందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ అంటేనే వైబ్రెంట్ నగరమని చెత్త రహిత నగరం కేటగిరీలో నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ లభించిందని, ప్రజా చైతన్యం, సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇది పర్యావరణంపట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చే ఓ గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ ఇంతమంది ప్రకృతి ప్రేమికులు ఒక్కచోట చేరి పర్యావరణ పరిరక్షణపై ప్రజలను జాగృతం చేయడం ఆనందం కలిగిస్తోందని పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయవాడలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతా లక్ష్యాలను చేరుకునేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 20 పాఠశాలలు, కళాశాలలతో పాటు దాదాపు 20 వరకు వివిధ అసోసియేషన్ల భాగస్వామ్యంతో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), వీఎంసీ సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు వెల్లడించారు. సీడ్ గణేష్.. క్లే గణేష్ ప్రతిమలతో రికార్డును సొంతం చేసుకున్నట్లు తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందని ఇందుకు ప్రత్యేక యాప్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పండగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పీసీబీ ఈఈ ఇ.శ్రీనివాసరావు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద

## సులభతర వాణిజ్యంపై

# అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారవేత్తలకు సులభతర వాణిజ్యంపై సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే డిపిఐఐటి అవుట్ రీచ్ సర్వే ను అందరికి అర్థమయ్యే రీతిలో పిపిటి ద్వారా వివరించారు. జిల్లా ఎగుమతులు, ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి పరిశ్రమలకు పలు రాయితీలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు వ్యాపార వేత్తలకు అందిస్తున్న సేవలు ఎలా అందిస్తున్న విషయంపై ప్రశ్నావళి, సమాధానాలు రూపొందించి వారికి పంపించి ఏ అనుమానాలున్నా వెంటనే సంప్రదించాలని కోరాలన్నారు. ఈ సర్వే ఆధారంగా జిల్లా ర్యాంకు తద్వారా రాష్ట్ర ర్యాంకు నిర్ణయించబడతాయ ని, రాష్ట్రం ఇప్పటివరకు సులభతర వాణిజ్యంలో దేశంలో అగ్రస్థానంలో ఉందని, ఆ స్థానాన్ని అలాగే నిలబెట్టు కోవడానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలన్నారు. పాలసీని అమలు చేసే విధానానికి 30 శాతం, సర్వే ద్వారా ప్రజల అభిప్రాయాలపై 70 శాతం ర్యాంకింగ్ ఉంటుందని, లబ్దిదారులైన వ్యాపారవేత్తలకు అవగాహన కల్పించి సానుకూలంగా స్పందించేలా చొరవ చూపాలన్నారు. మన రాష్ట్రంలో ఉన్న సౌకర్యాలు మరే రాష్ట్రంలోనూ వ్యాపారవేత్తలకు లేవని, ప్రభుత్వ విధానమైన ఏకగవాక్ష పద్ధతిలో వ్యాపారవేత్తలకు అన్ని రకాల అనుమతులు వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించి మొత్తం 20 పరిశ్రమలకు 3 కోట్ల 30 లక్షల పెట్టుబడి రాయితీ తిరిగి చెల్లింపు వడ్డీ, అమ్మకం పన్ను రాయితీ , స్టాంప్ డ్యూటీ చార్జీల కింద కమిటీ మంజూరు చేసిందని కలెక్టర్ డీకె. బాలాజీ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావు, కేపిఎంజి కన్సల్టెంట్ సౌమి, కార్మికశాఖ ఇన్చార్జ్ డిసి ధనలక్ష్మి, అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మచిలీపట్నం, తాటిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, నజీర్, జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ తదితర అధికారులు పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని తొలి స్థానంలో నిలబెడతాం : ఎమ్మెల్యే యార్లగడ్డ

**విశాలాంధ్ర-గన్నవరం :** విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల ద్వారా దేశంలోనే విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో యువత కు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ డబ్ల్యూఎస్, దివ్యాంగా అభ్యర్థులకు వయోపరిమితిని సడలించి వారికి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగం ముందుకు వెళు తుందని నమ్మిన మంత్రి లోకేష్ ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎన్నో సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలకు నూతన వెలుగులు తెస్తున్న లోకేష్ కృషి ని కొనియాడారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు తన హయాంలో 13 డిఎస్సీలు నిర్వహించి 1.802 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక ఇబ్బందులకు తోడు, ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ 2014-19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం రెండు డీఎస్సీ లు నిర్వహించి 18 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన సంగతిని ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అధిక శాతం చంద్రబాబు హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనని యార్లగడ్డ వివరించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందంజలో ఉందన్న విషయం గణాంకాలు పరిశీలిస్తే వెల్లడవుతుందన్నారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 14 నెలల కాలంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయాల్లో 729 నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించినట్లు చెప్పారు.

# ప్రశాంతం పండుగకు పది సూత్రాలు : ఏసీపీ

**విశాలాంధ్ర-విజయవాడ (క్రైం):** ప్రశాంతంగా వినాయక చవితి పండుగ జరుపుకునేందుకు పది సూత్రాలు పాటించాలని విజయవాడ పశ్చిమ ఏసీపీ దుర్గారావు అన్నారు. మంగళవారం

విజయవాడ చిట్టినగర్ నగరాల కళ్యాణమండపంలో వినాయక చవితి మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ దుర్గారావు మాట్లాడుతూ ...1) వినాయక చవితి పండుగను ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో, విశేషంగా జరపుకుంటారని, పండుగ కార్యక్రమాలు సాఫీగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారనాశ్రు. మండపాలు విషయంలో కనీసం ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి వారి వివరాలు పోలీస్ స్టేషలో నమోదు చేసుకోవాలన్నారు. ప్రవైట్ స్థలం అయితే యజమాని, ప్రభుత్వం స్థలం అయితే మున్సిపాలిటి, పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రాత్రి పగలు కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలని చెప్పారు. 2) భద్రతా చర్యలు, ఫైర్, మున్సిపాల్, విద్యుత్ శాఖల అనుమతి, మండపాల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా ఇసుక, నీరు సిద్ధంగా ఉంచాలి, రాత్రి సమయంలో కమిటీ సభ్యులు కాపలాగా ఉండాలన్నారు. 3) విగ్రహ నిమజ్జనం, ఎత్తు, బరువు, తేదీ, సమయం, వాహనా వివరాలను ముందుగానే పోలీస్ వారికి తెలియజేయాలి, లైసెన్స్ ఉన్న డ్రైవర్లనే నియమించాలి, 4) శబ్ద కాలుష్యం, లౌడ్ స్పీకర్లు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6గంటల వరకు వాడరాదన్నారు. 5) ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా ముందుగా పోలీస్ వారికి మార్గం తెలియజేయాలి, అవసరమైతే రూట్ మార్చుకోవాలి, 6) మండపాల వద్ద, ఊరేగింపు సమయంలో అసభ్య నృత్యాలు, డీజేలు, మత్తుపదార్థాలు వాడకం అనుమతిలేదు. 7) 11వ రోజుతో ఎట్టి పరిస్థితుల్లో నిమజ్జనాలు పూర్తి చేయాలి 8) మండపాలు వల్ల చట్టుపక్కల వాళ్ళు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, మండపం దగ్గర ఉండే ఇతర మతస్తుల ప్రార్థనా సమయంలో వారికి ఆటంకం కలిగించకూడదన్నారు. 9) దేవుడికి విలువైన బంగారు, వెండీ వస్తువులు అలంకరించకూడదని, ఒక వేళ ఆలంకరిస్తే పూజ ఆనంతరం తీసి ఇంట్లో భద్రపరుచుకోవాలన్నారు. 10) మండపంలో నిఘా ఉండేట్లు సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తద్వారా మండపం వద్ద ఇటువంటి దొంగత నాలు జరగకుండా నివారించవచ్చన్నారు. పోలీస్ నిబంధనలు పాటించి, ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టూటౌన్ సీఐ కొండలరావు, ఎస్సై పద్మారావు, ట్రైనింగ్ ఎస్సైలు ఎస్.నాయుడు, చక్రధర్ పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో ఎరువుల దుకాణం

**విశాలాంధ్ర, ఉయ్యూరు :** మండలంలోని కలవపాములలో అక్రమంగా ఎరువులదుకాణం నడుపుతున్న ఇద్దరిని అరెస్టు చేసినట్టు ఉయ్యూరు రూరల్ పోలీసులు తెలిపారు. కలవపాముల గ్రామం దూబామాలపల్లికి చెందిన కళ్లెం దిలీఫ్, కళ్లెం పవన్ కుమార్, ఇద్దరు సోదరులను ఉయ్యూరు రూరల్ పోలీస్ వారు అరెస్ట్ చేసారు. ఈనెల 22వ తేదీన కలవపాములలో అక్రమంగా ఎరువుల దుకాణం నడుపుతున్నారని వచ్చిన సమాచారం మేరకు ఏఓ, రెవెన్యూ అధికారులు బృందం ఆకస్మిక దాడి చేసి, సరుకును సీజ్ చేసి ఉయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేసారు. సోమవారం వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఎరువుల రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని, ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారు గతంలో నందివాడ ప్రాంతంలో చెరువులపై పనులు చేసేవారని అక్రమ మార్గాల్లో త్వరగా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో గుడివాడలో ఒక షాపు యజమానిచే నకిలీ పత్రాలను సృష్టించి ఎరువుల వ్యాపారానికి తెరతీశారని తెలిసింది. స్టాక్‌ను ఏలూరులో శ్రీరామాంజనేయస్టాకు వ్యవహారాల్లోని ఉల్లంఘూలను, జరిగినట్లు గుర్తించామని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

### ఎరువుల షాపులు తనిఖీ చేసిన అధికారులు

**విశాలాంధ్ర-గన్నవరం :** గన్నవరంలోని వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్, శ్రీరామ ఎంటర్ప్రైజెస్, గోదావరి సీడ్స్, పెస్టిసైడ్స్ అండ్ జనరల్ ఎరువులు దుకాణాలను వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖల అధికారులతో కూడిన జాయింట్ ఇన్‌స్ట్రక్న్ టీం మంగళవారం తనిఖీ చేసారు. షాపులోనే స్టాక్ రిజిస్టర్లు గోడంలోనే ఎరువుల సరుకును తనిఖీ చేశారు. గన్నవరం ఏఓ కే శివప్రసాద్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం, వ్యవసాయం, రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారంతో టీమ్స్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. తహశీల్దార్ కట్ట వెంకట శివయ్య, మండల ఏఓ కే శివప్రసాద్ మాట్లాడుతూ యూరియా ఎరువులు అధిక ధరకు అమ్మిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ డి.సుభాషిని, వ్యవసాయ విస్తరణ అధికారి జి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా బంగారి

**విశాలాంధ్ర-విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా బంగారి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. జిల్లా ఎన్నికలు అధికారి వెంపటి పాపారావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఈ నూతన కార్య వర్గాన్ని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అభినందించినారు. జిల్లా అధ్యక్షులుగా బంగారి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆయుష్ శేఖర్, సహాధ్యక్షుడు ధనకొండ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కోసూరి శ్రీహరిబాబు , జి సులేమాన్ రాజ్‌లను అధికారి ప్రకటించారు. ఈ ఎన్నికలకు సహాయ అధికారిగా జి.ఈశ్వర్ రావు, పరిశీలకులుగా ఆల్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మల్లేశ్వర రావు, రిటైర్డ్ సంఘ డ్రైవర్స్ అధ్యక్షులు యండమూరి నాగరాజు , గౌరవ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరావు, అతిథిగా ఆర్.శ్రీనివాసరావు , కోశాధికారి ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అమరావతి ఎం వి డి ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ ఏలూరు, డ్రైవర్ సంఘ సభ్యులు హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** భారత రత్న, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం మాతృదేవోభవం వృద్ధాశ్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ అంజలి అధ్యక్షుడు లయన్ డాక్టర్ బ్రహ్మదేశం వసంత కుమార్, బోడీ ఆంజనేయ రాజు, సెక్రటరీ పల్లా తలుపులు(చంటి), మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వసంతకుమార్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవా మార్గాన్ని మనం గౌరవించాలని చెప్పారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో దొంగల బీభత్సం

**విశాలాంధ్ర-కంచికచర్ల :** మండలం పరిటాల జాతీయ రహదారి పక్కనున్న ఆంజనేయ స్వామివారి గుడిలో దొంగలు బీభత్సం సృష్టించారు. సోమవారం అర్ధరాత్రి ప్రాంతంలో ఆంజనేయస్వామి గుడిలోకి గుర్తు తెలియని అగంతకులు ప్రవేశించి ఉత్తరం వైపు ద్వారం పగలగొట్టి గర్భగుడిలోకి ప్రవేశించారు. స్వామివారికి ధరింపజేసే సుమారు 10 కేజీల వెండి ఆభరణాలు, నగదును దొంగలు చోరీ చేశారు. మంగళవారం ఉదయాన్నే పూజారి ప్రధానద్వారం తాళాలు తెరవగా గర్భగుడి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించి ఆలయ సూపర్వైజర్ రామారావుకు సమాచారం అందించాడు. రూరల్ సీఐ డి చవాన్, కంచికచర్ల ఎస్ ఐ విశ్వనాద్ ఆలయానికి చేరుకొని, చోరీ తీరుతన్నులను సమీక్షించారు. సిసి ఫుటేజీలను పరిశీలించారు. వేలిముద్రల నిపుణులను రప్పించి వేలిముద్రలు సేకరించారు. ఆలయ సూపర్వైజర్ బోడిపూడి రామా రావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చెసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విశ్వనాథ్ తెలిపారు.క్రైమ్ ఎడిసిపి రాజారావు, క్రైమ్ ఏసిపి వెంకటేశ్వర్లు, నందిగామ ఏసిపి బలగంగాధర తిలక్ ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని తీరు తెన్నులను పరిశీలించారు.

## పేదలకు సాయం.. అభినందనీయం

### మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న.. అన్న నానుడిని ఎంతో మంది నిజం చేస్తూ స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేపడు తున్నారని మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ బోర్డ్ చైర్మన్ జల్లి విల్సన్ అన్నారు. హెల్ప్ ది హోప్ లెస్ సెల్ఫ్ సర్వీస్ సొసైటీ 25వ వార్షికోత్సవం పురస్కరించుకుని మంగళవారం విజయవాడ చిట్టినగర్‌లోని శ్రీకామక్షి విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండంలో పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జల్లి విల్సన్ మాట్లాడుతూ సంస్థ నిర్వాహకులు ఈదులూరి రాధాకృష్ణ, అన్నపూర్ణ దంపతులు 25 సంవత్సరాలుగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమ న్నారు. పేదలకు, వృద్దులకు అనేక రకాలుగా అదుకుంటున్నా రని చెప్పారు. అలాగే మధర్ థెరిస్సా, జ్యోతిరావు ఫులే, అంబేద్కర్ జయంతి, వర్ధంతిలకు కార్యక్రమాలు నిర్వహించి ఆకలితో అలమటించే వారికి అన్నదానం, చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదులకు అరకోర చేస్తున్న సేవలు చాలక, ఇలా స్వేచ్ఛంధ సంస్ధలు కూడా పేదలకు సేవలు చేయడం సంతోషకరమన్నారు. వేముల హజరత్ గుప్తా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు, కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు(చంటి), బుల్లా విజయ్‌కుమార్, టీడీపీ నాయకులు గుర్రం కొండ, రెల్లి సంఘ నాయకులు బొబ్బిలి లీలా కుమార్, దళిత టీడీపీ నాయకులు పల్లేపోగు ప్రసాద్, ఆర్యవైశ్య మహిళ చింతలపూడి బేబీ సరోజనీ, రచయిత వీర్ల ప్రసాద్, నగర టీడీపీ నాయకులు చుక్క నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సాకు ఘన నివాళి

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** మదర్ థెరిస్సా ప్రేమ, దయ, సేవ అనే మూల్యాలలను పాటిస్తూ జీవితమంతా పేదలకు, అనాధలకు సేవా చేశారని జాషువా చర్మకర సంఘం అధ్యక్షుడు ప్రభుదాసు అన్నారు. మంగళవారం విజయవాడ టేనర్‌పేటలో మదర్ థెరిస్సా 115 జయంతిని నిర్వహించారు.మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలులు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్.సురేష్; విజయ్, మురళి, వెంకట్రావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లాకు వంగవీటి పేరు పెట్టాలి

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేసారు. మంగళవారం గాంధీనగర్ లో ప్రెస్ క్లబ్ లో రాష్ట్రకపు జేఏసీ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాకు వంగవీటి నామకరణం డి మాండ్ తో జరిగిన సమావేశానికి చందు జనార్ధన్ అధ్యక్షత వహించారు. పేద బడుగు వర్గాల పెన్నిధి ఎస్ సి,ఎస్ టీ, బీసీ, మైనారిటీ వర్గాల నాయకులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా నామ కరణం కృష్ణా జిల్లాకు చేయాలని చందు జనార్ధన్ తీర్మానం ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రంలోవివిధ జిల్లాలకు సంస్థలకు ఇప్పటికే మహోన్నత వ్యక్తుల పెర్లు పెట్టారని వారిని గౌరవిస్తామని ఆహ్వానిస్తా మని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాపులను పెద్దన్న పాత్ర పోషించమని అన్నారు. తద్వారా ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలతో కలిపి రాజ్యాధికారం తథ్యం అనిపిలుపు నిస్తే వారి ఆదేశాలతో కాపులు పెద్దన్న పాత్ర పోషించి కూటమి ప్రభుత్వాన్ని అధికారం లోకి తెచ్చారని చందు జనార్ధన్ తెలిపారు. ఈ సమావేశం లో సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్,చెన్ను పాటి శ్రీనివాస్, మా ఆర్ట్స్ అధినేత లు చంటి, బాబీ, నీలిబండ్ల బాల, రాజనాల బొబ్జి,రామాయనపు సాంబయ్య,నీలిబండ్ల రాజు,నేరుసు కృష్ణాంజనేయులు, పోరుమా మిళ్ళ ఈశ్వర్, చందు భావ నారాయణ,శశి భూషణ్, పెన్నేటి దామోదర్, గంటా సాయి వర ప్రసాద్,ఆకుల తిరుమల రావు, కామ్మేల రజిని, తన్నేరు శివశంకర్, నీలిబండ్ల రాజు,కటకం ధర్మారావు, కొప్పుల వెంకట్,కొక్కిరాల సంజీవ్, నరహరి,కేతినీదు భాస్కర్,మసా బత్తుల శ్రీనివాస్,కోటిపల్లి వెంకట సాయి ప్రసాద్,పెద్దిరెడ్డి అనిత, పెద్దిరెడ్డి రమణ పాల్గొన్నారు.

## సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవాలి

**విశాలాంధ్ర - గుడివాడ :** పతి విద్యార్థి ఆత్మ రక్షణలో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ ను నేర్చుకోవాలని 2టౌన్ సిఐ హనిష్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఏజికె మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భ సిఐ హనిష్‌బాబు మాట్లాడుతూ కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి ధీరజ్ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ నిపుణులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **THALASILA VASUMATHI (Old Name)** resident of Door No.16-150, Agraharam 3rd Road, Challapalli Village, Challapalli Mandal, Krishna District, Andhra Pradesh- 521 126, India., i have changed my name as **(New Name) TALASILA VASUMATHI**, Hereafter my name is known as **TALASILA VASUMATHI.**

**CHANGE OF NAME**

I, **KOLUSU RAMA DEVI (Old Name)**, Age 39 years, W/o **GUNDUBOINA LOKESWARA RAO**, D.No.8-237/1, Near YSR Statue Vissannapeta, Vissannapeta Mandal, NTR District, Andhra Pradesh. I have changed my name as **GUNDUBOINA VENKATA RAMA DEVI (New Name) W/o GUNDUBOINA LOKESWARA RAO** Hereafter my name is known as **GUNDUBOINA VENKATA RAMA DEVI (New name) W/o GUNDUBOINA LOKESWARA RAO.**

**గ్రామ పంచాయతీ కార్యాలయము- తోటరావులపాడు**

బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం : 08/2025- పి.ఎస్.  తేదీ : 07-08-2025

ఎన్.టి.ఆర్. జిల్లా, చందర్లపాడు మండలం, **తోటరావులపాడు** గ్రామ **పంచాయతీ** (సచివాలయం) కార్యాలయం వద్ద **ది. 28-08-2025వ తేదీన గురువారం ఉదయం 11.00** గంటల నుండి నల్లచెరువు నందు చేపలు పట్టుకొనుటకు బహిరంగ వేలం పాట **(ది. 01-07-2025 నుండి ది. 30-06-2026 అనగా ఒక సంవత్సర కాలమునకు)** ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, చందర్లపాడు వారిచే నిర్వహించబడును. వేలంపాటలో పాల్గొను వారు **ది. 28-08-2025వ తేదీన గురువారం ఉదయం 9.00 గంటల నుండి 11.00 గంటలలోపు** వేలంపాట షరతులకు లోబడి **రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు)** డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. డిపాజిట్ చెల్లించని వారు పాట పాడుటకు అర్హత లేదు. ఇతర విషయములను కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనగలరు.

సదరు వేలం పాట ఏదైనా కారణముల చేత పూర్తికాని ఎడల మరుసది రోజున కానీ, లేక నిర్ణయించబడిన తదుపరి తేదీలలో కానీ నిర్వహించబడును. అటువంటి సందర్భాలలో తదుపది నిర్వహించు వేలంపాట తేదీని తోటరావులపాడు సచివాలయం నోటీస్‌బోర్డు నందు మరియు టామ్ టామ్ ద్వారా సమాచారం తెలియపరచగలవారము.

__గమనిక :__ వేలం పాటను కారణములతో గాని ఎట్టి కారణము తెలుపకుండా గానీ, వాయిదా వేయు అధికారి నిర్వహణ అధికారికి కలదు.

**బి.కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శి**
**గ్రామ పంచాయతీ, తోటరావులపాడు**
**చందర్లపాడు మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా**

# నిమజ్జనాలకు పటిష్ఠ ఏర్పాట్లు : కమిషనర్ ధ్యానచంద్ర

**విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ :** వినాయకుని నిమజ్జనాలకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ మంగళవారం సీతమ్మవారి పాదాలు, వన్‌టౌన్, ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం, యంజి రోడ్డు, ప్రాంతాల్లో పర్యటించి వినాయక చవితి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వినాయకుని పెద్ద విగ్రహాలను సీతమ్మ వారి పాదాల వద్ద ఎప్పుడు నిమజ్జనం చేసే చోటే ఏర్పాట్లను పూర్తి చేయాలని, చిన్న విగ్రహాల కోసం ప్రత్యేకంగా టాంకర్‌ను ఏర్పాటు చేసి ఇంటి వద్దనే నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల వద్ద నిమజ్జనం చేసే ప్రజలకు కేవలం వినాయకుని మాత్రమే కాలువలో నిమజ్జనం చేసి, ఆకులు పూలను నగరపాల సంస్థకు అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి బిన్స్‌లో వేయాలని సూచించారు. విగ్రహాల నిమజ్జనంలో ప్రజలు నగరపాలక సంస్థకు సహకరించాలని, నిర్దేశించిన పాయింట్లలోనే నిమజ్జనం చేయించాలని తెలిపారు. ఈ పర్యటనలో సీసీపీ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.అర్జునరావు, ఈఈలు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, ఎఎంవోహెచ్‌లు డా.అన్నపూర్ణ, డా.బాబుశ్రీనివాస్, జోనల్ కమిషనర్ కే.ప్రభుదాస్ పాల్గొన్నారు.

## ఆనంద్‌శ్వరస్వామి దేవస్థాన కమిటీ ప్రమాణం

**విశాలాంధ్ర - గుడివాడ :** దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు అన్నారు. సోమవారం రాత్రి బేతవోలులోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌గా బుడుమ వీర్రాజు, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యే రాములు మాట్లాడుతూ దేవాలయాల ధర్మకర్తల కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు దేవస్థానాల వైభవాన్ని మరింత పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం ధర్మకర్తల కమిటీ చైర్మన్ బుడమ వీర్రాజు, సభ్యులు కంచనపల్లి నాగేశ్వరరావు, కృష్ణవేణి, ముక్కపాటి సూర్యం, బెజవాడ ధనలక్ష్మి, వంగపండు అప్పారావు, గూడపాటి సుధారాణి, శ్రీనివాసరావు, వరలక్ష్మిలను కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు.

### అగ్ని ప్రమాద నివారణపై అవగాహన

**విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో అగ్ని ప్రమాదా లను నివారణకు వీఎంసీ సిబ్బంది మంగళ వారం అవగాహన కల్పించారు. స్థానిక లోటస్ ల్యాండ్‌మార్క్‌లోని డాలీ ఏంజిల్స్ స్కూల్, బిఆర్‌టిఎస్ రోడ్‌లోని హోటల్ కీస్ డిలైట్‌ను తనిఖీ చేశారు.

### మొవ్వలో మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ

**విశాలాంధ్ర, కూచిపూడి :** మొవ్వ.వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మంగళవారం ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థి నిలు బంక మట్టి వినాయక విగ్రహాలు తయా రుచేసి కళాశాల చుట్టుప్రక్కల నివాసం ఉన్న వారికి ఉచితంగా అంద చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్.కె.ఆర్ మంజుల, అధ్యాపకులు డాక్టర్ ఎం అనిల్ కుమార్ పర్యవేక్షించారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**విశాలాంధ్ర, కూచిపూడి :** మొవ్వమండలానికి విడుదలైన స్మార్ట్ రేషన్ కార్డులు 16,919 స్మార్ట్ రేషన్ కార్డులను ఆయా దుకాణదారుల ఆధ్వర్యంలో అధికారుల పర్యవేక్షణలో అధికార పార్టీ నేతల సహకారంతో ఉచితంగా మంగళవారం పంపిణీ నిర్వహించారు. మండలంలోని16 సచివాలయాల పరిధిలోగల38రేషన్ షాపులద్వారా ఈ కార్డుల ప్రక్రియనుమండల తహసిల్దార్ కే మస్తాన్ పరిశీలనలోవీఆర్వోలు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది, రేషన్ షాప్ డీలర్లు అందజేస్తున్నారు.

## చదువుకు సార్ధకత చేకూర్చాలి : మండలి

**విశాలాంధ్ర-చల్లపల్లి :** చదివిన చదువుకు సార్ధకత చేకూరేలా ఉత్తమ నడవడికతో యువత భావిభారత పౌరులుగా, సమాజహితులుగా ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ డా.మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో మంగళవారం శ్రీవివేకానంద డిగ్రీ, విజయ జూనియర్ కళాశాలల విద్యార్థుల ఫ్రెషర్స్ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయనీ, విజ్ఞానం అందుబాటులోకి వచ్చిందనీ, సద్వినియోగం చేసుకుంటూ దేశం పురోగమించేందుకు క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా యువత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాసనిపుణుడు విడియాల చక్రవర్తి, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సీఐ కె. ఈశ్వరరావు, ఎస్ఐ పి.ఎసివి.సు బ్రహ్మణ్యం, విద్యారంగ ప్రముకులు నాగళ్ల భీమారావు, ప్రిన్సిపాల్స్ పెమ్మసాని రమేష్బాబు, షేక్ అబ్దుల్ రహీం తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభ అనంతరం విడియాల చక్రవర్తిచే విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ జరిగింది. అతిధులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.

### చవితిపత్రితో కళకళ

**విశాలాంధ్ర, కూచిపూడి :** ఒకవైపు వినాయకుని పూజకు వినియోగించే వివిధ రకాలపత్రి,మరొకవైపు పాలవెల్లులకు వినియోగించే వివిధ రకాల పండ్లు, ఇంకొక వైపు మట్టి వినాయకులు, అలాగే పూజకు వినియోగించే పూల దుకాణాలు తో కూచిపూడి సెంటరు కళకళలాడింది. మండలంలోని మొవ్వ, నిడుమోలు, కాజ, కోసూరు లాంటి ప్రధాన సెంటర్లేకాకుండామారుమూల గ్రామాల్లో కూడా విక్రయాలు కొనసాగాయి

### మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

**విశాలాంధ్ర, కూచిపూడి :** పలకలు, బలపాలు, పుస్తకాలుపట్టుకుని చదువుకునే చిన్నారులు పర్యావరణ పరిరక్షణ కోసం నడుంబిగించిమట్టితో వినాయకుని బొమ్మలు మంగళవారం తయారుచేసి అభినందనలు పొందారు. మొవ్వ మండలంలోని పెదముత్తేవిశ్రీలక్ష్మీపతి స్వామివిద్యావిహార్ సంస్కృత ఉన్నత పాఠశాలలో వినాయకచవితి సందర్భంగా బుధవారం నిర్వహించుకునే పండుగకు చిన్నారులు చేసిన మట్టి వినాయక బొమ్మలు ఉపాధ్యాయులకు, సహచరవిద్యార్థిని విద్యార్థులకు వితరణ చేశారనిపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.మాధవితెలియజేశారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల భక్తి తో పాటు పర్యావరణానికి మేలు చేసే విధంగా ఉంటాయని పాఠశాలకరెస్పాండెంట్ ముక్తేవిగౌరకృష్ణ గురూజీ తెలిపారు.

## మట్టి విగ్రహాల వాడండి పర్యావరణాన్ని రక్షించండి

**విశాలాంధ్ర-ఘంటసాల :** పర్యావరణ రహిత మట్టి విగ్రహాలతో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరుపుకోవాలని ఘంటసాల ఎస్ఐ కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. ఘంటసాల సెంటర్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో 100 మట్టి వినాయక విగ్రహాలను ఎస్ఐ ప్రతాప్ రెడ్డి చేతులు మీదగా ప్రజలకు మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఎస్ఐ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను కమిటీ సభ్యులు సమన్వయంతో నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలన్నారు. డీజేలకు, అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని, సాదరణ మైక్ లు పెట్టుకోవాలన్నారు. సీసీ కెమెరాలు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కమిటీ వారే పూర్తి బాధ్యత వహించాలన్నారు. బలవంతంగా చందాలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసులకు సహకరించి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతూ మండల ప్రజలకు ఎస్ఐ ప్రతాప్ రెడ్డి ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల గోడౌన్‌కు పటిష్ఠ భద్రత

**విశాలాంధ్ర-విజయవాడ:** ఎన్నికల గోడౌన్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్లను భద్ర పరిచే గోడౌన్‌ను మంగవారం కలెక్టర్, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమేరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాల ఏర్పాటును పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ ప్రక్రియలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), వై. ఆంజనేయరెడ్డి, (వైసీపీ) కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ అధికారులు ఉన్నారు.

## టాక్సీ యాజమానులకు అండగా

**విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్ ) :** నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించి టాక్సీ యాజమానులకు అండగా ఉంటూ వారి సమస్యలు సానుకూలంగా పరిష్కరించటానికి తమవంతూ కృషి చేస్తామని ఆర్టీవో ప్రవీణ్,ట్రాఫిక్ ఏసిపి. రామచంద్ర రావు హామీ ఇచ్చారు. మంగళవారం ది విజయవాడ టాక్సీ ఓనర్స్ అసోసియేషన్ 36వ సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన ఏమిటి కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కమిటీ కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా మెడికల్ చెక్ అప్ నిర్వహించి మందులు కళ్ళజోళ్ళు అందజేశారు. కమిటీ సభ్యులు నూతన అధ్యక్షులు సాయి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ వలన ఇబ్బందులు పడుతున్నామని లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కలిసి అనంతరం ఫ్రీ టాక్స్ లారీలు కి తగ్గించే విధంగా జీవో వచ్చిందని అలాగూ టాక్సీ ఫీల్డ్ కూడా మోటర్ ఫీల్డ్ ఏ కాబట్టి టాక్సీ బోర్డ్ గ్రీన్ టాక్స్ తగ్గించాలని ట్రాన్స్‌పోర్ట్ కమిషన్ కి వినతి పత్రం అందజేస్తున్నామన్నారు. నూతన కమిటీ గా ఉపాధ్యక్షులు బాబురావు. చంద్రశేఖర్. నాగేంద్ర కిషోర్. రాంబాబు.శ్రీనివాస్. శ్రీనివాసరావు. కార్యవర్గ సభ్యులు డ్రైవర్లు పాల్గొన్నారు

## యూరియా పంపిణీ

**విశాలాంధ్ర, కూచిపూడి :** మొవ్వ మండలంలోని కూచిపూడి, పెదపూడి లలో గల నాలుగు ఎరువుల దుకాణాలలో మంగళవారం అధికారుల పర్యవేక్షణలో యూరియా విక్రయాలు నిర్వహించారు. ఆ దుకాణాలలో యూరియాతోపాటునానో కాంప్లెక్స్ ఎరువులు సైతం తీసుకోవాలని ఒకరిద్దరు దుకాణదారులు రైతులపై ఒత్తిడి తేవడంతో సమాచారం తెలుసుకున్న వ్యవసాయ అధికారులు రైతులకు సర్ది చెప్పి కొనుగోలులో ఛాయిస్ సౌకర్యం కలిగించారు. మొవ్వ ఏడిఏ సూరపనేని శ్యామల, మండల టాస్క్ ఫోర్స్ బృందం తహశీల్దార్ కె మస్తాన్, ఎస్ఐ కేఎన్ విశ్వనాథ్, మండల వ్యవసాయ అధికారి బి సురేష్‌బాబునాయక్‌ల ఆధ్వర్యంలో అందజేశారు. ఆర్ఐ ఏ విజయ దుర్గ, వి ఏ ఏ లు ఎం శ్రావణి (కూచిపూడి), ఎస్ కవిత (పెదపూడి), హెచ్ సి రాంబాబులుసహకరించారు.

## సాంకేతికతతో ప్రజా సేవలు : చిన్నా

**విశాలాంధ్ర - ఘంటసాల :** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో ప్రభుత్వం నూతనముగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డులను లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి టీడీపీ నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), కూటమి నేతలు పంపిణీ చేశారు. తాడికొండ చిన్నా మాట్లాడుతూ వ్యవస్థలో పారదర్శకతను పెంచి, లబ్ధిదారులు సులభంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందని ఆయన వివరించారు. ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు కొండవీటి నాని, కూటమి నాయకులు కొండవీటి కోటి, పాల్గొన్నారు.

## ఏఎన్‌యూలో స్కిల్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వాణిజ్య, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, నిర్మాణ్ సంస్థల మధ్య మంగళవారం అవగాహనా ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఫైనాన్షియల్, ఇన్వెస్ట్మెంట్ మేనేజ్‌మెంట్ రంగాలలో నైపుణ్యతను పెంపొందించడానికి ఉద్దేశించిన ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ అవగాహన ఒప్పందం పరిశ్రమ-విద్యా వ్యవస్థల మధ్య పరస్పర సహకారంలో కీలకమైన ముందడుగుగా నిలవనుంది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె.గంగాధర రావు ఈ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించగా, విభాగాధిపతి ప్రొఫెసర్ రామినేని శివరామప్రసాద్, రెక్టర్ ప్రొఫెసర్ రత్నసీలమణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సింహాచలం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ కుమార్, నిర్మాణ్ వైస్-ప్రెసిడెంట్ హరీశ్ కుమార్ సిరపు, శాంతి కుమార్ చిలుముల తదితరులు పాల్గొన్నారు. ఉపకులపతి ప్రొఫెసర్ కె.గంగాధర రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి, ప్రాయోగిక జ్ఞానం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అందించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు. నిర్మాణ్ వైస్-ప్రెసిడెంట్ హరీశ్ కుమార్ సిరపు, శాంతి కుమార్ చిలుముల మాట్లాడుతూ ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం విద్యార్థులకు పెట్టుబడి రంగంలో కొత్త అవకాశాలను తెరుస్తుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెట్టుబడులు, ఎన్ఆర్ఐ వ్యవహారాల సలహాదారు డాక్టర్ రవి వేమూరు మాట్లాడుతూ గ్లోబల్ పోటీతత్వానికి కావలసిన నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యతలను వివరించారు. డీన్ ప్రొఫెసర్ రామినేని శివరామప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల సాధారణ తరగతులకు అదనంగా ఉదయం, సాయంత్రం సమయాలలో శిక్షణ కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తులసీదాస్, ప్రొఫెసర్ నాగరాజు భట్టు, ప్రొఫెసర్ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్యమూర్తి మదర్ థెరిస్సా

విశాలాంధ్ర-దుగ్గిరాల: పేదలకు ఎంతో ప్రేమతత్వాన్ని పంచుతూ సేవ చేసిన మహా కారుణ్య మూర్తి మదర్ థెరిసా అని వైసీపీ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ సుభాని పేర్కొన్నారు. మదర్ థెరిస్సా 115వ జయంతి వేడుకలను మంగళవారం దుగ్గిరాల జెండా చెట్టు సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుభానీ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయంచేసే చేతులు మిన్న అన్న సూక్తికి కట్టుబడి ఎంతోమంది అనాథలు, వృద్ధులు, కుష్ఠు రోగులకు సేవలు చేసిన ఘనత ఆమెదేనన్నారు. మదర్ థెరిసా విశ్వమాతగా గుర్తింపు పొందారన్నారు. ఆమెను భారతరత్న అవార్డుతో ప్రభుత్వం గుర్తించిందని, ఆమె సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. కార్యక్రమంలో షేక్ రషీద్, షేక్ జిలానీ, షేక్ మస్తాన్, షేక్ జాన్ సైదా, షేక్ బాజీ బాబా, డాక్టర్ పెద్దేటి యోహాను, బులుసు పాటి యేల్లేశ్వరావు, కాకా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఏకలవ్యుడును ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని టీడీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇట్టా భాస్కర్ అన్నారు. మంగళవారం తాడేపల్లి ఎంటీఎంసీ కార్యాలయం ఎదుట ఏకలవ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి 24 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏకలవ్య గిరిజన సేవా సమితి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇట్టా భాస్కర్ మాట్లాడుతూ ఏకలవ్యుడు త్యాగ పురుషుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకటేశ్వర్లు, ఉయ్యాల శ్రీనివాసరావు, ఉయ్యాల బాబురావు, కుంభ కన్నారావు, ఉయ్యాల సుబ్బారావు, ఉయ్యాల రజిని, కుంభ కళ్యాణి, ఉయ్యాల రామకోటేశ్వరరావు, గరికే అంకాలారావు(పండు) తదితరులు పాల్గొన్నారు

## కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం కమిటీ సభ్యుల ఎంపిక

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గంలో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యుల ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర పర్యవేక్షణలో మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు అన్నవరపు ప్రభాకర్ నేతృత్వంలో కమిటీ సభ్యుల ఆమోదంతో సభ్యుల ఎంపిక చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పత్తిపరపు శివప్రసాద్‌ని, జిల్లా కమిటీ సభ్యుడిగా బాపనపల్లి శివరామ్‌ని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. మంగళగిరి నియోజకవర్గంలోని కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం మండల కమిటీ, మహిళా కమిటీ, యువజన కమిటీతో పాటు అన్ని కుమ్మర కుటుంబ సభ్యులకు ఈ ఎంపిక వివరాలు తెలియజేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య తెలిపారు.

## బాధితుడికి ఎల్ఓసీ చెక్కు అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి మండలం పెదవడ్లపూడికి చెందిన ముసునూరి గోపాలరావుకు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4.50 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్ఓసీ) మంజూరైంది. టీడీపీ నాయకులు బాధితుని ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. దీంతో మంత్రి నారా లోకేష్‌కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, జాలాది సందీప్, మొద్దుకూరి రమేష్, బొర్రా శ్రీకాంత్, కొప్పాక ఓంకార్, గుంటూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

విశాలాంధ్ర-దుగ్గిరాల: చుక్కపల్లి వారి పాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గ్రామాన్ని చెందిన దాతలు మేకతోటి వెంకయ్య, బుర్ర రామారావు,గాలి గోపీలు ఇనుప బీరువా, రెండు కుర్చీలు, రెండు టేబుల్స్‌ను మంగళవారం బహుకరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు కాజా శ్రీనివాసరావు, కే లక్ష్మీనారాయణ పాల్గొని దాతలను అభినందించారు. పాఠశాల సిబ్బంది వారిని సత్కరించారు. పాఠశాల అభివృద్ధి దాతల సహకరించటం అభినందనీయమని ఎంఈఓ పేర్కొన్నారు. ప్రధానో పాధ్యాయులు బేతాళ బ్రహ్మయ్య,ఎస్ఎంసి చైర్మన్ గాలి గోపి,ఉపాధ్యాయులు అంజనీదేవి,బొల్లా మరీదాసు, మదన్ మోహన్,ఉన్నం ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నల్లపాడులో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వినాయక చవితిని పురస్కరించుకుని కార్తికేయ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో 'పర్యావరణాన్ని కాపాడుదాం-మట్టి వినాయకుడిని పూజిద్దాం' అనే నినాదంతో నల్లపాడులోని పోలేరమ్మ గుడి వద్ద ఈ నెల 27వ తేదిన ఉదయం 6 గంటల నుంచి మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ హెప్సిబా అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు తమ శాఖలలో నిర్వహిస్తున్న, నిర్వహించబోతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజాప్రతినిధుల హాజరు శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో కోరం లేనిమీదట సమావేశం ఒక గంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీదేవి, తహశీల్దార్ హేనాప్రియ పాల్గొన్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం ఐడీబీఐ బ్యాంక్ ఉదారత

26

విశాలాంధ్ర-మంగళగిరి : న్యూ బ్యాంక్ కాలనీలో గల కాండ్రు కమల మున్సిపల్ హైస్కూల్‌కు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ఐడీబీఐ బ్యాంక్ ముందడుగు వేసింది. బ్యాంకు సామాజిక బాధ్యతా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్కూలుకు బీరువాలు, టేబుళ్ళు, ర్యాకులు, కుర్చీలు సామాను వీటి మొత్తం రూ.1.75 లక్షలు విలువగల ఫర్నిచర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐడీబీఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సాయి కృష్ణ, బ్యాంక్ బ్రాంచ్ హెడ్ కోటేశ్వరరావు పాల్గొని స్కూలు ప్రధానోపాధ్యాయుడు నాగార్జునకు ఫర్నిచర్‌ను అందజేశారు. రీజనల్ మేనేజర్ సాయికృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం సరైన వసతులు కల్పించడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. ఎంఈఓ ఉషారాణి, తాడేపల్లి ఎంఈఓ నాగేశ్వరరావు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాగార్జున మాట్లాడుతూ ఐడీబీఐ బ్యాంక్ అందించిన సహాయం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనర్ల నియామక నిరంకుశ చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్న మన దేశంలో ఎన్నికల వ్యవస్థ పాలకుల పంజరంలో చిలుకకావటం దారుణమని, ఇందుకు కారణమైన ఎన్నికల కమిషనర్ల నియామక నిరంకుశ చట్టాన్ని రద్దు చేయాలని సీనియర్ అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'కేంద్ర పాలకుల చేతిలో కీలుబొమ్మగా మారిపోయిన ఎన్నికల కమిషన్'అంశంపై కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్లుగా నియామకానికి తగిన వారిని సిఫార్సు చేసే కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసిన దగ్గర నుంచి ఎన్నికల కమిషన్ భ్రష్టుపట్టిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పున్న ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాని, ఒక కేంద్రమంత్రి, ప్రతిపక్ష నేత మాత్రమే ఉంటారని, ఇందులో మెజారిటీ నిర్ణయం ప్రకారం ఎన్నికల కమిషనర్ నియామకం జరుగుతుందని, దీన్ని బట్టి ఎటువంటి వారు ఎన్నికల కమీషనర్ అవుతారో అందరికీ అర్థమవుతుందన్నారు. విద్యావేత్త ఇ.చంద్రయ్య మాట్లాడుతూ తమ తాబేదార్లను, మాటవినే వారినే ప్రతిష్ఠాత్మకమైన ఎన్నికల కమీషన్‌కి కమీషనర్లుగా నియమించుకుని ఇష్టారాజ్యంగా ఎన్నికలను జరిపించి గెలిచేలా వ్యూహం రూపొందించబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్లేషకులు ఆర్.వి సింగరయ్య, హరి తదితరులు ప్రసంగించారు.

## పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అవినీతి, కుల పిచ్చి, ప్రజాధన దోపిడీయే పరమావధిగా కునారిల్లుతున్న నేటి రాజకీయాల్లో నీతినిజాయితీపరుడు నిస్వార్థ సేవకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని మెజారిటీ ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల 28 నుంచి 30 వరకు విశాఖలో పార్టీ విస్తృత సమావేశాలు జరగనున్న నేపథ్యంలో జనసైనికులు బద్రి ఆధ్వర్యంలో రూపొందించిన సేనతో సేనాని పోస్టర్లను మంగళవారం స్థానిక సంగడిగుంటలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంలో జనసేన కీలకపాత్ర పోషించిందన్నారు. గత వైసీపీ ఆరాచకాలకు ఎదురొడ్డి నిలిచి ప్రజల పక్షాన పోరాడిన జనసైనికుల త్యాగాలను చరిత్ర మరువదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జరుగుతున్న పార్టీ మొదటి విస్తృత సమావేశాలు కావటంతో పార్టీ నేతల్లో, జనసైనికుల్లో, వీరమహిళల్లో ఉత్సాహం నెలకొందన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంపై, భవిష్యత్ కార్యాచరణపై అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారని అన్నారు. కార్యక్రమంలో వెంకట్, పవన్, కోటేశ్వరరావు, సత్యం, శ్రీకాంత్, సత్యనారాయణ, స్టూడియో బాలాజీ, జక్కా రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ హితం కోసం మట్టి వినాయకుని ప్రతిమలు, అవగాహన పోస్టర్లను 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ, జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్యలతో కలిసి గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాటికీ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అందుకు తగ్గట్టుగా మట్టి వినాయకుని ప్రతిమలను తమ పూజలలో వినియోగించాలని కోరారు. గుంటూరు పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ మాట్లాడుతూ వాయు కాలుష్యం కోరల్లో చిక్కుకోకుండా ఉండేందుకు గుంటూరు నగర ప్రజలలో చైతన్యం నింపుతూ ప్రతీ ఏడాది మట్టి గణపతి బొమ్మలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఉప్పు వెంకట రత్తయ్య మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల వాతావరణంపై తీవ్రమైన ప్రభావంపడి తద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని, వాటిని రూపుమాపేందుకు మట్టితో చేసిన గణపతిలను పంపిణీ చేయడం ఎంతో శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగోపుల జయదీప్, మేకా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లైసెన్స్ రద్దు

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలో ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా వారి లైసెన్సులు వెంటనే రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలలో నిల్వ స్టాక్, ఈపాస్ మెషిన్ వివరాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మండలంలో యూరియా, డీఏపీ ఎరువుల నిల్వలు తగినంతగా ఉన్నాయని, ఇంకా సరఫరా జరుగుతోందని తెలిపారు. రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, జిడిసిఎంఎస్ గోదాములలో కూడా సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. రైతులు తమ పొలం పాస్ పుస్తకాలతో వచ్చి తగినంత ఎరువులు పొందవచ్చని స్పష్టం చేశారు. ఎవరూ ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులు కొనరాదని, డీలర్లు అవకతవకలకు పాల్పడితే వెంటనే వ్యవసాయశాఖకు సమాచారం ఇవ్వాలని రైతులను కోరారు. ఎరువుల కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

## గీతాంజలిలో గణపతి మానవహారం



విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక గీతాంజలి స్కూల్ విద్యార్థులు వినాయక చవితి వేడుకలు పురస్కరించుకొని గణపతి రూపంలో చేసిన మానవహారం విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి తేళ్ళ కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నారులకు ఎంతో ఇష్టమైన పండుగలలో వినాయక చవితి ఒకటి అని ఈ పండుగని ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకుంటారని అందుకే చిన్నారుల ఆనందం కోసం ఈ గణపతి మానవహారం ఏర్పాటు చేశామని అన్నారు. కెమికల్స్‌తో తయారు చేసిన విగ్రహాలు, ప్రతిమలు కాకుండా మట్టితో తయారు చేసినవే వాడి పర్యావరణ పరిరక్షణకు సాయపడాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణిలకు సమదుస్తులు బహూకరణ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక నరసరావుపేట రోడ్డులోని నిర్మల (ఐసీఎస్ఈ) స్కూల్ క్యాంపస్‌లో జరుగుతున్న మహిళల సబ్ జూనియర్స్, సీనియర్స్ బాలికల బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారిణిలకు గుంటూరులోని కిమ్స్ శిఖరా హాస్పిటల్, కిమ్స్ చక్ర హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్లు కుళ్ళి జయ కిషన్, డాక్టర్ టి.మహతి సమదుస్తులు అందించ చినట్లు పాఠశాల హెచ్ఎం సిస్టర్ రాణి, సుపీరియర్ సిస్టర్ సిసిలి తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కోశాధికారి కొల్లి. లక్ష్మీనారాయణ, అధ్యక్షులు ఈ శంకర్రావు, కార్యవర్గ సభ్యులు బి.చంద్రశేఖర్, జగదీష్ రావు, జాయింట్ సెక్రెటరీ జోనా నాయక్, ఏ.డి.ఆంజనేయులు, పి.డి. రాధాకృష్ణమూర్తి, శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీతమ్స్ బ్లూమ్స్‌లో చవితి వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక కారంపూడి రోడ్డులోని కాలువ కట్ట వద్ద ఉన్న గీతమ్స్ బ్లూమ్స్ క్యాంపస్ నందు వినాయక చవితి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక చవితి భారతీయుల అతిముఖ్య పండుగలలో ఒకటన్నారు. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టిన రోజునే వినాయక చవితిగా జరుపుకుంటారన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రత్యేకాధికారి, భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు పులివర్తి ప్రకాష్ కుమార్ కోరారు. మంగళవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఇన్‌చార్జ్ ఎంపీపీ కందుల జాను అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏడీ పులివర్తి శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ దేవరపల్లి వీరయ్య, తదితరులు మాట్లాడారు.

# ఎమ్మెల్యే జీవీ అసమర్థతోనే శాంతి భద్రతలు కరువు: బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా వినుకొండలో శాంతి భద్రతలు కరువై ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పీఏసీ మెంబర్ బొల్లా బ్రహ్మనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నూజెండ్ల మండలం టి.అన్నారం గ్రామంలో వైసీపీ కార్యకర్త వెంకట ప్రసాద్‌పై టీడీపీ కార్యకర్తలు ముకుమ్మడిగా ఇంటికి వెళ్లి కత్తితో ఛాతిపై పొడిచి తీవ్రంగా గాయపరిచారని, బాధితుడు కేసు పెడితే పోలీసులు 307 సెక్షన్ కింద కేసు బుక్ చేయకుండా కేవలం 224 పెట్టి చేతులు దులుపుకున్నారని ఇది దారుణమైన చర్య అని ధ్వజమెత్తారు. ఈ కేసును 307సెక్షన్ పెట్టేవరకు తాము పోరాటం చేస్తామని, ప్రైవేట్ కేసు కూడా పెడతామని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే జీవీ, మక్కెన నిందితులకు సహకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను హత్యలు ప్రోత్సహిస్తానని జీవి మాట్లాడటం నిజం కాదని, హత్యలు చేయించే సంస్కృతి జీవికి మాత్రమే ఉందని, గతంలో ఆయన పార్ట్‌నర్ హత్యకు గురైన కేసులో జీవీ ముద్దాయిగా ఉన్న విషయం అందరికీ తెలుసు అన్నారు. ఇటీవల పులివెందులలో పోలీస్ వలయంలో రిగ్గింగ్ చేయించుకొని గెలిచిన నాటి నుంచి కూటమి ప్రభుత్వ దాడులు అధికమయ్యాయని అన్నారు. ఇక వినుకొండ పట్టణంలో దొంగతనాలు, హత్యలు పెరిగిపోయాయని, పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనబడుతున్నదని, దీనికి ఎమ్మెల్యే జీవీ బాధ్యత వహించాలన్నారు. జీవీ ఇంటి పక్కనే కే సావిత్రి అనే మహిళ హత్యకు గురైతే నేటికీ కేసు తేల్చలేకపోయారన్నారు. అలాగే ఇటీవల కళ్యాణపురి కాలనీలో ఆలపాటి పుష్పలత, ఎన్ఎస్‌పిలో కోటి రత్నం హత్య తేలలేదని, పోలీసులపై జీవీ ఎందుకు ఒత్తిడి చేయరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని బొల్లా అన్నారు. ఇక నియోజకవర్గంలోని చేపల చెరువులు అన్నింటిని హస్తగతం చేసుకున్న నాయకుడు ఎవరో ప్రజలకు తెలుసునన్నారు. ఇక జీవీ కనుసన్నల్లో ఒక ముఠా భూ కబ్జాలు బక్క వారిని బెదిరించి లాక్కోవడం. స్థానిక మిద్దె భావి సమీపంలో భూ కబ్జా చేయటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేసేందుకు మందులు ఇచ్చేందుకు ఎమ్మెల్యే జీవీ అనుమతి అవసరమన్న దౌర్భాగ్య పరిస్థితి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది, పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి ఎంఎన్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు అమ్మిరెడ్డి అంజిరెడ్డి, గంధం బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులకు న్యాయం జరిగేలా చూస్తా: చైర్మన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఓల్డ్ బ్యారన్ నగర్ వ్యాపారులకు న్యాయం జరిగేలా చూస్తానని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. పట్టణంలోని సీఆర్ కాలనీ మెయిన్ రోడ్డు ను వెడల్పు చేసే క్రమంలో అక్కడ ఇరువైపులా ఉన్న బ్యారన్ నగర్ వ్యాపారులతో మంంళవారం ఆయన సమావేశమయ్యారు. రోడ్లు, కాల్వల నిర్మాణం చేయనున్న రీత్యా రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమణలు తొలగించాలని సూచించారు. అక్కడి వ్యాపారులు తమకు ప్రత్యామ్నయం చూపాలని, ఆర్టీసీ భూములను తమకు లీజుకు ఇప్పించాలని కోరారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయటానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-దాచేపల్లి : పంద్రాగస్టు నాడు ఉత్తమ అవార్డు అందుకున్న విద్యుత్ విభాగం జేఏఓ ఆశీర్వాదం మంగళవారం ఆత్మీయ సత్కారం అందుకున్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఏఏఓ సందీప్ కుమార్, డీఈఈ వీరేశ్వరరావు, ఏఈలు భగవాన్, దండా నాగేశ్వరరావు, సబ్ ఇంజినీరు వసంతలక్ష్మీ మాట్లాడారు. అనంతరం ఆశీర్వాదాన్ని ఘనంగా సన్మానించారు. ఈఆర్వో సిబ్బంది కిషోర్, వేణుగోపాలకృష్ణ, హమీద్, మున్సీర్ అహమ్మద్, గిరీష్, బడేసా, అనిల్ రెడ్డి, అలీ, అనూష, రామ్మోహన్ రావు, సైదమ్మ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ మంగళవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రిన్సిపాల్ టీజే శేఖర్ బాబు అధ్యక్షత వహించారు. సీపీఐ సీనియర్ నాయకుడు, కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు, మహాత్మాగాంధీ విధ్యాభివృద్ధి కమిటీ చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ, సీపీఐ సీనియర్ నాయకుడు బుర్రి కృష్ణారెడ్డి, మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, ఎంఈఓ పినాకపాణి, అధ్యాపకులు బొబ్బిలి వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. ఇంటర్‌లో గతేడాది మంచి మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బాలికలకు దాత తేలుకుట్ల హరిహరరెడ్డి నిఘంటువులు బహుకరించారు. అదేవిధంగా విద్యార్థులకు చిట్టిప్రోలు అమరలింగేశ్వరరావు కూడా నిఘంటువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలనాకుల కాశీవిశ్వనాథంతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## చవితి శుభాకాంక్షలు తెలిపిన బాలాజి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: సర్వ విఘ్నాలను అధిగమించి, జయమును కలిగించే వినాయ కుడి ఆశీర్వాదములతో అన్ని రంగాలలోను ముందుండాలని, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అకాంక్షించారు. జనసైనికులకు, వీర మహిళలకు, ప్రజలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో బాలాజి మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తూ వారి అభిమానాన్ని చూరగొంటుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా వినాయక ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించటంతో పాటు, రానున్న దసరా సందర్భంగా కూడా ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: యంగ్ మ్యాన్ క్రిస్టియన్ అసోసియేషన్ (వైయంసిఏ) ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని చీరాల రోడ్డులో ఉన్న బాపూజీ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని, అలాగే ఆ సంస్థ జిల్లా ప్రతినిధి చుక్క విన్సెంట్ పాల్ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్సీయం చర్చి ఫాదర్ థామస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ థెరిస్సా సూక్తి ప్రకారం మానవ సేవే పరమావధిగా వై.యం.సి.ఏ. పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విన్సెంట్ పాల్ కుటుంబ సభ్యులతో పాటు జె. రామ్ మోహన్, న్యాయవాది దాసరి చిట్టిబాబు, అలవాల ఫణి కుమార్, దార్ల బుజ్జిబాబు, ఆశ్రమ నిర్వాహకులు మురికిపూడి ప్రసాద్ తదితరులున్నారు.

నోట్: ఈ వార్తకు అబ్లికేషన్ ఉంది.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-ఈపూరు : విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మీ వ్యాయామ కళాశాలకు చెందిన 2021-23 బ్యాచ్ బీపీఈడీ విద్యార్థి చందాల సాంబశివరావు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో గుంటూరు జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్, జూన్-3(గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు) స్థాయిలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టులోను ప్రథమ ర్యాంకు సాధించనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండ వెంకటరావు మంగళవారం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయన్నారు. ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థి సాంబశివరావుని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు, బలరాం నాయక్, ఎం.దాసు, సిహెచ్ అరవింద్, ఏ.సాయి ప్రసాద్‌లు అభినందించారు.

## పొగాకు కొనుగోళ్లు ఆగకూడదు: జేసీ

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** జిల్లాలో రైతుల దగ్గర నుంచి పొగాకు కొనుగోలు ఆగకూడదని ఇందుకు సంబంధించి, ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ కంపెనీ కూడా రైతుల దగ్గర కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ ఆదేశించారు. స్థానిక డీఆర్సీ హాల్లో హెచ్డీబీఆర్జీ పొగాకు కొనుగోలు చేస్తున్న ప్రయివేట్ కంపెనీలు, రైతులు, రైతు సంఘాల నాయకులతో మంగళవారం జేసీ సమావేశం ఏర్పాటు చేసి హెచ్డీబీఆర్జీ పొగాకు కొనుగోలు కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. జిల్లాలో సుమారు 3985 మంది రైతులు పొగాకు సాగు చేశారని, ఇందులో 3375 మంది రైతులు ప్రభుత్వానికి అమ్మడానికి సీఎం ఆప్ లో నమోదు చేసుకున్నారని, ఇప్పటివరకు 1614 మంది రైతులకు కొనుగోలు కోసం షెడ్యూల్ ఇవ్వగా 1063 మంది రైతుల దగ్గర ప్రభుత్వం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 2200 టన్నులు కొనుగోలు చేసిందన్నారు. అలాగే ప్రైవేటు కంపెనీలు కూడా జిల్లాలో సుమారుగా 3500 టన్నులు కొనుగోలు చేశాయని, ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన 2800 టన్నులు పొగాకుకు సంబంధించి ఇప్పటికే రైతులకు షెడ్యూల్ ఇచ్చారన్నారు. ఇప్పుడు రైతుల దగ్గర మిగిలిన పొగాకును ప్రైవేటు కంపెనీలు కొనడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐత నాగేశ్వరరావు, మార్కెట్ జిల్లా మేనేజర్ తాటిగుట్ల నరసింహ రెడ్డి, రైతులు, ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

**విశాలాంధ్ర-ఈపూరు :** క్రీడల ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతుందని మెదడు పనితీరు సక్రమంగా ఉంటుందని అన్ని అవయ వాలు కూడా బాగా పనిచేసి మేధో సంపత్తి పెరుగుతుందని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో క్రీడాదినోత్సవం సందర్భంగా మంగళవారం బాలురకు వాలీబాల్, విద్యార్థినులకు త్రో బాల్ పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులందరూ శారీరక దేహదారుఢ్యాన్ని కలిగి ఉండాలన్నారు. గెలుపొందిన విజేతలకు క్రీడాదినోత్సవం రోజున సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, వ్యాయామ కళాశాల అధ్యాపకులు బలరామ్ నాయక్, అరవింద్ సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

## 'సుమేధ'లో మదర్ థెరిస్సా జయంతి

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్ నందు నోబుల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిస్సా జన్మ దినం పురస్కరించుకుని విద్యార్థులలో సేవా దృక్పథాన్ని పెంపొందించడం కోసం రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెన్టెన్నియల్ కు చెందిన క్లబ్ ప్రెసిడెంట్ ఆతుకూరి వీర రాఘవ, సెక్రటరీ సంతోష్ కుమార్, పెరుమాళ్ళ గ్రూప్ ఆఫ్ కాలేజీ చైర్మన్ పెరుమాళ్ళు, ఏడుకొండలు, వాసు, మహేంద్రరెడ్డి స్కూల్ కి విచ్చేసి 8, 9 తరగతుల విద్యార్థులతో నూతన స్టూడెంట్ క్లబ్ ను ఏర్పాటు చేసారు. స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలందరూ సేవ కార్యక్రమాలలో పాల్గొని దేశ అభివృద్ధిలో భాగం కావటానికి ఈ క్లబ్ ఎంతో ఉపయోగపడుతుందని, మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని ఓర్పు, సహనంతో మీ రోజువారీ కార్యక్రమాలలో భాగం కావాలని విద్యార్థులకు తెలియచేసారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రాంబాబు ఇతర ఉపాధ్యాయులు మదర్ థెరిస్సాకు నివాళులు అర్పించారు.

## నారాయణలో వినాయకుని ప్రతిమలపై పోటీలు

**విశాలాంధ్ర-పొన్నూరు :** పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మంగళవారం వినాయక చవితిని పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం వినాయకుని మట్టి ప్రతిమల తయారీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని మట్టి ప్రతిమలను వివిధ ఆకృతులతో అలంకరణతో తయారు చేశారు. తల్లిదండ్రులు తయారుచేసిన ప్రతిమలను ప్రదర్శనపై ఉంచగా ఎన్నిక కమిటీ సభ్యులు వినాయకుని ప్రతిమలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులు ఇచ్చారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రిన్సిపల్ భార్గవి దేవి, ఏజీఎం వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ కమురు జహాన్ బహుమతులను అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ భార్గవి దేవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ వినాయక చవితిని ప్లాస్టిక్ రహిత మట్టి ప్రతిమలతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. వినాయకుని మట్టి ప్రతిమలను తల్లిదండ్రులకు, సిబ్బందికి అందించారు.

## మట్టి గణపతి బొమ్మలనే వాడండి

**విశాలాంధ్ర-పెదకాకాని :** మండల కేంద్రమైన పెదకాకానిలోని సెయింట్ జోసెఫ్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థులు పెదకాకాని నగర వీధులలో ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ను ఉపయోగించటం వలన జరిగే అనర్థాలను వివరిస్తూ, మట్టి గణపతి బొమ్మలను ఉపయోగించటం వలన పర్యావరణానికి చాలా ఉపయోగకరమని నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. 500 మంది విద్యార్థులచే కాకాని శివాలయం నుంచి పాఠశాల వరకు నడుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సంధ్యారాణి, ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు. విద్యార్థులచే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన భవిష్యత్తులో విద్యార్థులు ప్లాస్టిక్ కాస్ట్ ఆఫ్ ప్యారిస్, ప్రకృతికి హాని కలిగించే పదార్థాలను ఉపయోగించటం ఉండదని ముఖ్యంగా విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు నగర ప్రజలకు ఇలాంటి అవగాహన కలిగించడానికి ఇవి ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు.

## మట్టి గణపతుల పంపిణీ

**విశాలాంధ్ర-రెంటచింతల:** గత 8 ఏళ్లుగా వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు పేరం చెన్నారెడ్డి తెలిపారు. మంగళవారం వెయ్యి మట్టి గణపతి ప్రతిమలను దాత సాగర్ మాత క్యాటరింగ్ బిజెపి యువనాయకులు ఇగుటూరి రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు గొంటు ఆదిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే తమ గృహాల్లో ఏర్పాటు చేసుకుని పూజించాలని, ప్లాస్టిక్ రంగు వినాయక ప్రతిమలను గాకుండా నీటిలో కరిగిపోయే సహజ మట్టి వినాయక విగ్రహాల వల్ల ఎంతో మేలు జరుగుతుందని అందువల్ల పర్యావరణ పరిరక్షణ కోసమే మట్టి ప్రతిమలను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.

## ఎరువుల గోడౌన్‌ను అధికారుల తనిఖీ

**విశాలాంధ్ర-దుగ్గిరాల:** రైతులను ఇబ్బంది పెట్టకుండా సకాలంలో ఎరువులు అందించాలని మండల తాహసిల్దార్ ఐ.సునీత అన్నారు. మండల కేంద్రమైన దుగ్గిరాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సొసైటీని మంగళవారం తనిఖీ చేశారు. సొసైటీ ఆవరణలో గొడౌన్లో ఉన్న ఎరువులను, స్టాకును పరిశీలించారు. తహసిల్దార్ సునీత,మండల వ్యవసాయ అధికారి విజయబాబు, పోలీస్ స్టేషన్ రైటర్ శ్రీనివాసరావులు తనిఖీలు నిర్వహించారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**విశాలాంధ్ర-ఫిరంగిపురం :** మండలంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ కె.శివరామకృష్ణ సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించే రోజు నుంచి నిమజ్జనం చేసే వరకు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ మండపాల ఏర్పాటు ఊరేగింపు నిమజ్జనాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని క్యూఆర్ కోడ్ పొందాలన్నారు. సాంస్కృతి కార్యక్రమాలు పేరిట అసభ్యకరంగా ప్రవర్తించిన, రికార్డ్ డాన్సులు నిర్వహించిన, వివాదాస్పద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన, చట్టానికి విరుద్ధమైన కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలతో శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ముఖ్యంగా డీజే సౌండ్లు అదుపులో ఉంచి సౌండ్ పొల్యూషన్‌ను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు జాన్ ఖాన్ ముహుద్దీన్, రైటర్ రత్నదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## మణికంఠ విజయాన్ని అభినందించిన సీపీఐ నాయకులు

**విశాలాంధ్ర-కారంపూడి :** ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, అనంతరం విట్ అమరావతి కళాశాలలో ఉచిత సీటు పొందిన ఇందూరి మణికంతను మంగళవారం సీపీఐ నాయకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పిచర్ల శాఖ కార్యదర్శి ఇందూరి శ్రీను కుమారుడు మణికంత జిల్లా టాపర్‌గా నిలవడం గర్వకారణం. కష్టపడి చదివితే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలడు. ప్రతిభకు కృషి తోడైతే భవిష్యత్తు ప్రకాశవంతమవుతుం దని వారు పేర్కొన్నారు. మణికంతను అభినందిస్తూ భవిష్యత్తు చదువులో మరింత విజయాలు సాధించాలని సీపీఐ నాయకులు ఆకాంక్షించారు.

## ఉపాధి లేకుండా చేస్తున్నారని కలెక్టరేట్ ఎదుట నిరసన

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** మున్సిపల్ కమిషనర్ ఉద్దేశపూర్వకంగా మాకు ఉపాధి లేకుండా చేస్తున్నారని తెనాలి, సుల్తానాబాద్ చెందిన గంజి దేవి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నగరం పాలెం పోలీస్ పెరేడ్ మైదానం బయట 15 ఏళ్ల నుంచి చిరు తినుబండారాలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నానని తెలిపారు. ప్లాట్ ఫామ్ మీద వ్యాపారం చేస్తున్నప్పటికీ గత మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది మమ్మల్ని ఇబ్బంది పెట్టలేదన్నారు. ప్రస్తుత కమిషనర్ మాపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని వాపోయారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది అని చెప్పి అక్కడ నుంచి వ్యాపారాన్ని తొలగించారన్నారు. దీంతో కోర్టు ఆవరణ బయట ఏర్పాటు చేసుకున్నామని, కానీ అక్కడ కూడా వద్దని హెచ్చరించారని తెలిపారు. దీంతో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, కలెక్టర్, పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవిని కలిసి మా సమస్యను వివరించగా వారు కూడా సానుకూలంగా స్పందించి అక్కడే వ్యాపారం చేసుకోమని అనుమతి ఇచ్చారని తెలిపారు. ఈనెల 24న కమిషనర్ నేరుగా అక్కడికి వచ్చి ఎవరు చెప్పినా ఇక్కడ దుకాణాన్ని ఏర్పాటు చేయడాన్ని ఒప్పుకోనని స్పష్టం చేసి అక్కడ ఉన్నటువంటి తినుబండారాలను ట్రాక్టర్‌లో వేసి, తీసుకొని వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన దుకాణాలను ఏమీ చేయకుండా కేవలం మమ్మల్ని మాత్రం వేధిస్తున్నారన్నారు. మా కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నారని, దీనిపైనే ఆధారపడి బతుకుతున్నామని కలెక్టర్ స్పందించి మాకు తగు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.


## గుంటూరు నగరపాలక సంస్థ

**'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

**ఇ.టి.నెం.35, 36/2025-26** **తేది: 23-08-2025**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండరు పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి టెండరు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.

**"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఇ.టి.నెం. - 35,36/2025-26**

| | |
|---|---|
| మొత్తం పనుల సంఖ్య | - 13 |
| అంచనా మొత్తం | - 6,55,00,000/- |
| పనుల వివరములు | - రోడ్లు, కాలువలు, పైప్‌లైన్లు మరియు ఇతర పనులు |
| టెండరు బిడ్ కనపడు తేది | - 20-08-2025 ఉ॥ 10:30 గం॥లకు |
| టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేది | - 03-09-2025 సా॥ 03:00 గం॥లకు |
| టెండరు బిడ్‌లను తెరచు తేది | - 03-09-2025 సా॥ 3:30 గం॥లకు |

**కమిషనర్,**
**నగరపాలక సంస్థ, గుంటూరు**

## సీపీఐ నేత మీసాల యాకోబు సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-దావేపల్లి : గ్రామీణ మండలంలోని కేసానపల్లిలో సీపీఐ సీనియర్ నేత మీసాల యాకోబు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయన పేరుతో నిర్మించిన స్మారక స్థూపాన్ని మంగళవారం పలువురు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామ పార్టీ కార్యదర్శిగాను, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన మీసాల యాకోబు ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రైతు సంఘం నాయకుడు కోలా నవజ్యోతి, పార్టీ శ్రేణులు మురికిపూడి సర్వయ్య, ఆనంద్ కుమార్, కోటేశ్వరరావు, రాజశేఖర్, రేపూరి రామయ్య, లంకా శాంతి, మురికిపూడి ఏలియా, గనిపల్లి రత్తయ్య, ముస్తఫా, మస్తాన్ వలీ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## వివా విద్యార్థుల 'మట్టిగణపతి' తయారీ

విశాలాంధ్ర-పెదకాకాని : చిన్నారులలో పర్యావరణ అనుకూల ఆలోచనలను పెంపొందించేందుకు 'మట్టి వినాయకుని పూజిద్దాం! భూమాతను రక్షిద్దాం' అంటూ వివా ది స్కూల్‌లో విద్యార్థులకు మట్టిగణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విగ్రహాల తయారీ విధానాన్ని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 400 మంది విద్యార్థులు అందమైన వినాయక విగ్రహాలను తయారుచేశారు. నిర్ణీత సమయంలో ఆకర్షణీయ విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్ రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, సాంప్రదాయక మట్టి వినాయక విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎలేటి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సిహెచ్ సరళ, ఐబీ సంధానకర్త కె.మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రక్‌లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కంకర ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు తప్పనిసరిగా నగర పరిధిలో రోడ్ల మీద కంకర పడకుండా ట్రక్‌లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నల్లపాడు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎన్జీఓ కాలనీ, ఏటి అగ్రహారం తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల కోసం కంకర, ఇసుక తరలించే వాహనాలు ట్రక్‌లపై ఏవిధమైన కవర్ చేయకపోవడం వలన రోడ్ల మీద పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కనుక తప్పనిసరిగా ట్రక్‌లపై పరదాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యటనలో కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మీ, ఇన్‌చార్జ్ ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిర్మల ఫార్మసీలో మహిళా సమానత్వ దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : నిర్మల ఫార్మసీ కళాశాలలో ఉమెన్ సెల్, ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 26న అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవాన్ని భక్తి భావపూర్వకంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బొల్లినేని కీర్తి విచ్చేసి విద్యార్థినీలతో స్ఫూర్తిదాయకంగా సంభాషించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా విద్యా విస్తరణ ద్వారానే సమాజంలో నిజమైన సమానత్వం నెలకొంటుందని, మహిళలు స్వావలంబనతో ముందుకు సాగితేనే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుదని చెప్పారు. కెరీర్ క్లారిటీ, కమిట్‌మెంట్, కాన్ఫిడెన్స్ అనే మూడు మూల సూత్రాలు, అలాగే సమాన హక్కుల సాధనలో పురుష-మహిళా సమానత్వాన్ని ఆచరణలో పెట్టుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ ఆర్.రత్న మంజుల సమన్వయం చేశారు. అధ్యాపకులు కె.కృష్ణవేణి, జ్యోతి తదితరులు సహకరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు, ఎన్ఎస్ఎస్ జెండర్ ఈక్వాలిటీ క్లబ్ స్టూడెంట్ కోఆర్డినేటర్లు అక్సా సాత్విక, కె.హర్షవర్ధన్, బి.సంజన, జి.కీర్తి, కె.కరుణాకర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ అభివృద్ధికి సహకరించండి

### మంత్రికి ఎమ్మెల్యే వినతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రానికే తలమానికమైన గుంటూరు ప్రభుత్వాసుపత్రి సమగ్ర అభివృద్ధి కోసం తూర్పు ఎమ్మెల్యే నసీర్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. పేద రోగులకు సంజీవనిగా ఉన్న ఈ ఆసుపత్రిలో వైద్య సదుపాయాల మెరుగుదల కోసం ఇప్పటికే అనేక సార్లు వైద్య శాఖ మంత్రితోపాటు వైద్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ఎమ్మెల్యే నసీర్.. మంగళవారం సెక్రటేరియట్‌లో మరోసారి మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో పేద రోగులకు అత్యంత కీలకమైన వైద్య సేవలందిస్తోన్న గుంటూరు ప్రభుత్వాసుపత్రికి ఇప్పటి వరకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రి సత్యకుమార్ అందిస్తోన్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తూ తీసుకున్న నిర్ణయాలతో జీజీహెచ్‌లో రోగులకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తుందని వివరించారు. మార్కాపురం పీడియాట్రిక్ సర్జరీ సెంటర్‌లో హెచ్‌డీ ల్యాప్‌టాప్ సెట్, లాపరోస్కోపిక్ ఇన్‌స్ట్రుమెంట్ సెట్, మదనపల్లె జీజీహెచ్‌లోని పిల్లల శస్త్రచికిత్స నిపుణులు లేనందున అక్కడ హెచ్‌డీ ల్యాప్ సెట్‌లు నిరుపయోగంగా ఉన్నాయని, వీటిని జీజీహెచ్‌కు తరలించాలని కోరారు. కార్డియాక్ డయాగ్నస్టిక్ సేవల బలోపేతానికి ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ (ఓసీటీ), ఫ్రాక్షనల్ ఫ్లో రిజర్వ్ (ఎఫ్ఎఫ్ఆర్) పరికరాలు అవసరమని తెలిపారు. ట్రామా కేర్ సేవలను వేగవంతం చేయడానికి డెక్కన్ కంపెనీ ఆర్థో ట్రామా బ్లాక్ పరికరాల సేకరణ వేగవంతం చేయాలని కోరారు. ఆసుపత్రిలో అత్యవసర మరమ్మత్తులు, నిర్వహణ పనుల కోసం రూ.4.5 కోట్ల నిర్వహణ బడ్జెట్‌ను విడుదల చేయాలని కోరారు. రోగులకు సేవలందించేందుకు ఎఫ్ఎన్ఓ/ఎంఎన్ఓ 120 పోస్టులు అవసరమని, వీటిలో 62 మంది సభ్యులకు ఆమోదం ఫైలు సెక్రటేరియట్ స్థాయిలో పెండింగ్‌లో ఉందని తెలిపారు. మరో అనస్థీషియా యూనిట్ అవసరమని, వివరించారు. ఈ సౌకర్యాల కల్పన ద్వారా జీజీహెచ్‌లో మరింత వైద్య సేవలందించవచ్చని విన్నవించారు. ఎమ్మెల్యే నసీర్ విన్నవించిన అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జీజీహెచ్‌కు తగిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# రేపు విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 28న మంగళగిరి అంబేద్కర్ సెంటర్‌లో విద్యుత్ అమర వీరుల సంస్మరణ సభ జరుగుతుందని సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) నాయకులు అన్నారు. సాయంత్రం మంగళగిరి సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లుగా వారు తెలిపారు. 2002 సంవత్సరంలో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో హైదరాబాదులో జరిగిన పోలీస్ కాల్పుల్లో ముగ్గురు చనిపోవడం జరిగిందని తెలిపారు. వారిని స్మరించుకుంటూ మంగళగిరి అంబేద్కర్ సెంటర్‌లో ఉదయం 11 గంటలకు సభ జరుగుతుందని వారు తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆదాని స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ వినియోగదారులను దారుణంగా దోపిడీ చేయడానికి పూనుకుందని అన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఏ.ప్రభాకర్, నాయకులు చిన్ని సత్యనారాయణ, సీపీఎం పట్టణ కార్యదర్శి వీవీ జవహర్‌లాల్, సీపీఎం జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.కమలాకర్, ఎం.బాలాజీ, నాయకులు ఎస్.గణేష్, సీపీఐ ఎంఎల్ నాయకులు కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 28వ తేదీ విద్యుత్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా తాడేపల్లి పట్టణంలో 8 ప్రాంతాల్లో జరిగే సమావేశాలను జయప్రదం చేయాలని సీపీఐ, సీపీఎం నాయకులు ప్రకటించారు. మంగళవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు తలొగ్గి 2000 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచిందని విమర్శించారు. చార్జీలు పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటంలో ముగ్గురు అమరవీరులు అశువులు బాసారని చెప్పారు. నేడు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్, ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో దొంగ దెబ్బ తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా 28వ తేదీ గురువారం జరిగే ఆందోళనలో ఎక్కడికక్కడ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తాడేపల్లి బోస్ బొమ్మ సెంటర్‌లో జరిగే నిరసన కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొంటారని చెప్పారు. విలేఖర్ల సమావేశంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, డీవీ భాస్కర్ రెడ్డి, వై.బర్నబాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారులకు నారా లోకేష్ చేయూత

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గంలో చిరువ్యాపారుల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ అన్నారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాలకు చెందిన పలువురికి బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలను మంగళవారం అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్ మస్తానికి బడ్డీకొట్టు, 3వ వార్డుకు చెందిన జంజనం లక్ష్మికి, భార్గవ్‌పేటకు చెందిన చింతక్రింది దుర్గ రావు, మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన ఆకురాతి ఉమామేరికి టిఫిన్ బళ్లు, 19వ వార్డుకు చెందిన పందెటి వెంకటేశ్వరమ్మకు, 30వ వార్డుకు చెందిన మైలా సాంబయ్యకు తోపుడు బళ్లు, 28వ వార్డుకు చెందిన మరగానికి వెంకటేశ్వరరావుకు ప్లాట్ ఫామ్ రిక్షా అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన వెంటనే బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు. షేక్ రియాజ్, షేక్ ఖదీర్ బాషా(బుజ్జి ), డిడ్ల సత్యానందం, పేరం ఏడుకొండలు, వంగర హనుమాన్, చెల్లూరి సత్యన్నారాయణ, భైరబోయిన శ్రీనివాసరావు, భైరబోయిన శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో చవితి వేడుకలు జరుపుకోవాలి

### ఏపీయూడబ్ల్యూజే, శ్రీ సాకేత రామ మిత్ర మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆనందోత్సాహాల నడుమ ప్రతిఒక్కరూ వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆకాంక్షించారు. ఏపీయూడబ్ల్యూజే గుంటూరు నగర కమిటీ, శ్రీ సాకేత రామ మిత్ర మండలి అధ్యక్షులు, 4వ మండల ప్రధాన కార్యదర్శి పెద్దింటి కృష్ణ చైతన్య సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీనగర్ మెయిన్‌రోడ్డులో గల శ్రీ సాకేత రామ ఎంటర్‌ప్రైజెస్ నందు వినాయక చవితిని పురస్కరించుకొని ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. చెరుకూరి తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరై గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి కార్యక్రమాలు ఆరంభం చేయాలన్నా గణపతి పూజ చేయడం ఆనవాయితీ అని, ఈ పండుగు నాడు పతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి కె.రాంబాబు, విశాలాంధ్ర జిల్లా ఇన్చార్జి వీఎల్ నరసింహారావు, ఏపీయూడబ్ల్యూజే నగర అధ్యక్షుడు కె.వెంకయ్య, నగర కార్యదర్శి కార్తీక్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర రావు, ఏ.వీరభద్రరావు, కోశాధికారి షేక్ సుభాని, సహాయ కార్యదర్శులు కె.సుబిబాబు, జి.అప్పారావు, కార్యవర్గ సభ్యులు చెరుకూరి సుబ్బారావు, కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు భజరంగ రామకృష్ణ, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, వాత్సల్య వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశంశెట్టి చంద్రశేఖర్, అట్లూరి ధనుంజయ, షేక్.మున్ని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఎస్‌లో పేరెంట్స్ మీటింగ్

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలంలోని జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ నందు కేర్ టు యాక్షన్ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగు నిర్వహించారు. .ఈ మీటింగ్ నందు కేర్ టు యాక్షన్ కోఆర్డినేటర్ బి జ్యోతి నవజీవన్ టీచర్ పద్మ తులసి, సి ఆర్ పి శాంత కుమారి, సచివాలయం సెక్రటరీ కళ్యాణి మేడం మోడల్ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు కే. జయలక్ష్మి మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ యూసఫ్, ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిదండ్రులందరికీ వారి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని , డ్రాప్ అవుట్ పిల్లలను బడికి పంపాలని తల్లిదండ్రులకు కోరినారు

# మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం: కొమ్మారెడ్డి కిషోర్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు. స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం వినాయక చవితి వేడుకలు విద్యార్థులు దేవత మూర్తుల వేషధారణలతో డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ పర్యవేక్షణలో ఘనంగా జరుపుకున్నారు . వినాయక చవితి వేడుకను ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పండ్లు, ఫలహారాలు తీసుకుని వచ్చి వినాయకుని పూజించారు. మట్టి వినాయకుని పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో మట్టి వినాయక విగ్రహాలు చేయమని విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. తమ చిట్టి చేతులతో 175 మంది చిన్నారులు మట్టి, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పిండి పదార్థాల తో చేసిన వినాయక విగ్రహాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అలాగే శివుడు, పార్వతి, వినాయకుడు, కుమారస్వామి వేషాలు ధరించి చిన్నారులు అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ వారందరికి మెమెంటోలను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు విధిగా మట్టి వినాయకుని పూజించాలని, యువత అత్యంత ఉత్సాహంగా వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న గాని నిమర్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వినాయకుడు మంచి బుద్ధికి, తెలివితేటలకు ప్రతిరూపమని, విద్యార్థులు ప్రతి పండుగ అంతర్యాన్ని గ్రహించాలని, మన సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవాలని చెప్పారు. చిన్నప్పటి నుండే పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులకి " వినాయక చవితి" శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ,కొమ్మారెడ్డి చైతన్య, కొమ్మారెడ్డి హరిణి,ఎన్.శ్రీనివాసరావు, కె. శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలు ఉపయోగించడం వల్ల నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల బారిన పడతారని అందుకే దేవరపల్లి కోటి మట్టి వినాయకులు, మెక్కలను అందిస్తున్నట్లు టిడిపి నాయకులు లింగం చిట్టిబాబు, పెన్మేర్ రమేష్, కొడాలి రాజాలు అన్నారు. మంగళవారం స్థానిక శోభనా కంప్లెక్స్ ఎదురుగా టిడిపి నాయకుడు దేవరపల్లి కోటి అధ్వర్యంలో మట్టి వినాయకుడు, మెక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి అంటేనే పెద్ద పెద్ద ప్లాస్టిక్ పారిస్ విగ్రహాలతో పూజలు చేసి నీటిలో వదిలి వేయడం జరుగుతుందన్నారు. వీటి వల్ల నీరు కలుషితమై ఆ నీరు తాగడం వల్ల అనేక అనారోగ్యాలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో...**

స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో మట్టి వినాయకులను 1టౌన్ సిఐ శ్రీనివాసరావు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెణుగోపాల్, సభ్యులు నిమ్మగడ్డ శంకర్, కిషోర్, పి.సతీష్, పొట్లూరి వెంకటేశ్వరరావు, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా..

## అవనిగడ్డ డీఎస్పి టి విద్యశ్రీ

## చల్లపల్లిలో ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో వినాయకుని ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి: వినాయక చవితి సందర్భంగా ముస్లిం మత పెద్దలు వినాయకుల ప్రతిమలు పంపిణీ చేసి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారని డీఎస్పీ తాళ్లూరు విద్యాశ్రీ పేర్కొన్నారు. ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో స్థానిక లైన్స్ కాంప్లెక్స్ వద్ద మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవనిగడ్డ డిఎస్పి టి. విద్యశ్రీ పాల్గొని విగ్రహాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా మతసామరస్యానికి ప్రతీకగా పండగ నిర్వహించుకోవాలని సూచించారు. సీఐ కే ఈశ్వరరావు పర్యవేక్షణలో, ఎస్ఐపిఎస్వి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు చల్లపల్లి పెద్ద మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నసీం ఘోరీ, సెక్రటరీ అబ్దుల్ అహ్మద్ జానీ, అబ్దుల్ గఫర్, అబ్దుల్ అర్షద్, మహమ్మద్ కరీ ముల్లా, అబ్దుల్ రహీం, హమీద్, షేక్ సిలార్, ఆటో నగర్ యూనియన్ ప్రెసిడెంట్ అన్వర్ బాసు, గయాస్, రఫీ, సమీర్, మహమ్మద్ యూనస్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొని 400 విగ్రహాలను పంపిణీ చేశారు.

**ప్రెస్ క్లబ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో**

చల్లపల్లి ప్రెస్ క్లబ్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మనేని రాజ్ కుమార్ ( నాని) మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. కాలుష్యాన్ని నివారించేందుకు మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి, సభ్యులు కస్తూరి ప్రసాద్, నర్రా సాయి బాబు, మోపిదేవి వెంకటేశ్వరరావు, కృష్ణారావు, తగిరిశ సాంబశివరావు, ఉప్పాల సాంబశివరావు, రాయపాటి రాధా కృష్ణా,చల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పేరం మధుసూదన్ రెడ్డి, షేక్ ఏజాజ్ అహ్మద్, సభ్యులు పెనుమాక సద్గుణ రావు, నడకుదురు లీల బ్రహ్మేంద్ర,పెనుమూడి శ్రీనివాసరావు, బళ్లా మధుసూదన్ రావు ఆకుల హరి ప్రసాద్, పేరం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: వినాయక చవిత సందర్భంగా అన్నపూర్ణేశ్వరి ట్రస్టు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను నగరంలోని ఆర్టీసీ కాలనీలో గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అన్నపూర్ణ మాట్లాడుతూ పలు రకాల హానికర రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల తీవ్రమైన పర్యావరణకు చెడు ప్రభావం చూపుతోందన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు మట్టి ప్రతిమలను పూజించడంతో పర్యావరణానికి మేలు జరుగుతోందని ప్రతిఒక్కరు గుర్తించాలని సూచించారు. ఈ మేరకు దాదాపుగా 1000 మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు సీతారామిరెడ్డి, యం తేజస్వీణి, యం నాగేశ్వరరావు, హరిత, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# మదర్‌థెరిస్సా 116వ జయంతి

విశాలాంధ్ర – గుడివాడ : నిరుపేదలకు అమ్మగా, అనారోగ్యాల బారిన పడిన వారిని అక్కున చేర్చుకున్న గొప్ప మాతృమూర్తి నోబుల్ బహుమతి అవార్డు గ్రహిత మదర్‌థెరిస్సా అని లవ్ అండ్ కంపాక్షన్ మినిస్ట్రీస్ మరియు వేశపోగు జాకోబ్ మెమోరియల్ చర్చ్ వ్యవస్థాపకులు పాస్టర్ వేశపోగు విజయబాబు అన్నారు. మదర్‌థెరిస్సా 116వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక 15, 16వ వార్డులోని గుడ్‌మేన్‌పేటలో మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా బిషప్ జడ జనన్న, కొడమల ఎలైజా మన్నేపల్లి పౌల్‌రాజులతో కలసి పాస్టర్ విజయబాబు మాట్లాడుతూ ప్రభువు చూపిన మార్గంలో పయనించి అభాగ్యుల పట్ల ప్రేమ, కరుణ కురిపించిన మాతృమూర్తి మదర్‌థెరిస్సా అన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని బోధించిన మహోన్నత వ్యక్తి థెరిస్సా అన్నారు. ముఖ్యంగా కుష్ఠురోగులకు ఆమె పరిచర్యలు చేసి వారికి జీవితంపై ఆశను పెంచిన మహాతల్లి థెరిస్సా అన్నారు. ఆమె తల్లి ప్రేమకు ప్రతిరూపమని, ఆమె చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించి తోటి వారికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల వేశపోగు ఇమ్మానుయేల్ యార్లగడ్డ సుధారాణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ ద్వారా విజయవాడ ప్రీమియర్ లీగ్

- క్వాలిఫైయర్ టోర్నమెంట్ కు క్రికెట్ క్రీడాకారులకు ఆహ్వానం
- సెప్టెంబర్ 1 నుంచి క్వాలిఫైయర్ టోర్నమెంట్ ప్రారంభం
- రిజిస్ట్రేషన్ కు చివరి తేదీ ఆగస్టు 30

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ ద్వారా నిర్వహించే విజయవాడ ప్రీమియర్ లీగ్ కు క్రికెట్ ప్లేయర్ ఎంపిక కోసం క్వాలిఫైయర్ టోర్నమెంట్ సెప్టెంబర్ 1వ తేదీ ప్రారంభం కానుంది.. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.ఈ టోర్నమెంట్ లో ఆడాలనుకునే క్రికెట్ క్రీడాకారులు వారి టీమ్ వివరాలను ఈ నెల 30వ తేదీ లోపు అందించాలి. కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ నందు టీమ్ పేర్లు ఇతర వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. టీమ్ లో ఆడే క్రికెట్ ప్లేయర్స్ ఆధార్ కార్డ్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించాలన్నారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, విజయవాడ రూరల్ మండలం, పెనమలూరు మండలానికి చెందిన వారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.

# మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర, ఉయ్యూరు : మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడదామని సుధీర్ టింబర్ డిపో అధినేత, వాకర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ గవర్నర్ నూకల సాంబశివరావు అన్నారు. వినాయక చవితి పండుగ పురస్కరించుకుని మట్టితో చేసిన వినాయక ప్రతి మలను మంగళవారం ఉచితంగా పంపిణీచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వినా యక చవితి పండుగకు ప్రతియేటా మట్టి వినాయకులను పంపిణీచేస్తున్నామని, ఈసంవత్సరం ఉయ్యూరు, విజయవాడ, యాకమూరులో 5వేల ప్రతిమలు పంపిణీచే శామన్నారు. కాటూరులో తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీచేశారు. ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సజ్జా మధు, వేమూరు శ్రీనివాసరావు, కొడాలి రవి, హరీశ్ తదితరులు పాల్గొని సేవలందించారు.

## నారా లోకేష్ దంపతుల వివాహ వార్షికోత్సవం

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల కేంద్రమైన దుగ్గిరాలలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతుల 18వ వివాహ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్త్రీ శక్తి మహిళలతో కలిసి మండల మహిళా నాయకులు కేకును కట్ చేసి లోకేష్,బ్రాహ్మణిల దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రైలుపేట బోసుబొమ్మ సెంటర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ వద్ద మండల నాయకులు, మహిళలు,కార్యకర్తలకు కలిసి కేకును కట్ చేసి,ప్రత్యేక పదార్థాలతో అన్న క్యాంటీన్ వద్ద 500 మంది నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసనేని శ్రీఅనిత, ఎంపీపీ షేక్ జబీన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు,పార్టీ నాయకులు గద్దె వాసు,దేవరపల్లి చంటి,నూకతోటి రవి,నక్క చిరంజీవి,నాయుడు బాబురావు, వాసిరెడ్డి వినోద్,ఉన్నం బాబురావు, కరిముల్లా,పసుపులేటి వరదరాజులు, జంపాల నరేంద్ర, కాబోతు దేవదాస్,బొజ్జ బాలు యాదవ్,శ్రీధర్,కేసనేని వాసు బాబు,లాలూ నాయక్, దాసు, కంచర్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : తాను దత్తత తీసుకున్న శంకర భారతీపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారితో సన్నిహితంగా కలసి విద్యాభ్యాస పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని అంచనా వేసేందుకు కలెక్టర్ సబ్జెక్టుల వారీగా వివిధ ప్రశ్నలు అడిగారు. తనిఖీలో భాగంగా విద్యార్థుల అభ్యాస ప్రమాణాలను, పురోగతిని పరిశీలించారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సిలబస్ పూర్తి చేయడం మీద కంటే విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా బోధించడం, ప్రతి విద్యార్థీ ప్రాథమిక అంశాలపై పట్టు సాధించేలా చేయడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. వారంలో రెండు సార్లు డీఈవో పాఠశాలను సందర్శించి బోధనా పద్ధతులను సమీక్ష చేయాలన్నారు. ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొక్కలు పెంచండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని యండ్రాయి గ్రామంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, అధికారులతో కలిసి మంగళవారం మొక్కలు నాటారు. ఇదే స్ఫూర్తితో నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల్లో చెరువులు, ఇళ్ళ వద్ద మొక్కలు పెంచాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి మండలం రాజధానిలో కలిసిన తర్వాత మండలంలోని అన్నీ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. జిల్లాల విభజన తర్వాత టెంపుల్ టౌన్ అమరావతిలో జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే అమరావతి ప్రాంత నియోజకవర్గానికి అమరావతి పేరును పెట్టేలా కృషి చేస్తామన్నారు. అధికారులు గ్రామాలలో చెరువుల అభివృద్ధికి ప్రభుత్వాలు ఇచ్చే పథకాలను గ్రామ సభలను ఏర్పాటు చేసి వివరించి గ్రామస్థులను చైతన్యవంతులను చేయాలన్నారు. ప్రతి మొక్క మనుషులకు అన్నివిధాలా మేలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కదిలీ ఫల-గణేష్ చిత్రం....

విశాలాంధ్ర-వినుకొండ: పచ్చి కదిలీ ఫల - గణేష్ వినుకొండ కు చెందిన అంతర్జాతీయ చిత్రకారుడు మన బొద్దుచెర్ల ప్రసాదరావు ప్రతి పండగలకు సాంప్రదాయంగా ఈ సంవత్సరం వినాయక చవితికి తనదైన శైలిలో ఊహించి సృజనాత్మకంగా బొమ్మల వేయటం మనం గతంలో కూడా చూశాం అందులో భాగంగా "కదిలీ- ఫల- గణేష్" అని నామకరణం చేసి బొమ్మ గీయడం జరిగింది. కదిలి ఫలం అనగా అరటిపండు కదిలి ఫలములచే గణేష్ బొమ్మ చెప్పిన చట్టం జరిగింది. ఈయన ఇంతకుముందు ఇలాగే చాలా రకాలుగా వివిధ ఆకుకూరతులలో విభిన్నంగా గీయడం జరిగింది. ఈ చిత్రాన్ని వినుకొండ ప్రజలు, ప్రముఖులు తిలకించి అభినందనలు తెలిపారు. వారి సృజనాత్మ కత హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# 30న మహిళలు నిరాహార దీక్ష జయప్రదం చేయండి : క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన విశాఖపట్నంలో జరగనున్న 'మహిళల నిరాహార దీక్ష'ను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ బీసీ మహిళా లోకానికి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గుంటూరు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో జన గణనలో కులగణన జరిగి, ఆపై నియోజకవర్గాల పునర్విభజన చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్లను అమలు జరపాల్సి ఉన్నదన్నారు. అనాదిగా భారతీయ ఆధిపత్య-పెత్తందారీ సమాజంలో, ఓబీసీలు మొత్తంగా సామాజిక అణచివేతకు, ఆర్థిక దోపిడీకి గురై, అన్ని రంగాలలో, అన్ని విధాలా వెనుకబడి ఉన్నారన్నారు. మహిళా రిజర్వేషన్లను దేశంలోని అన్ని వర్గాల మహిళలతో కలిపి 33 శాతం ఇవ్వడం వలన, బలహీన వర్గాలకు చెందిన ఓబీసీ మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎందుకంటే విద్యా పరంగా-సాంఘికంగా- ఆర్థికంగా వెనుకబడిన ఓబిసి మహిళలు, అగ్రకుల మహిళలతో పోటీపడి ఎన్నికలలో గెలవడం అసాధ్యమన్నారు. పార్లమెంట్ చట్టం చేసిన విధంగా ఉన్నదున్నట్లు అమలు చేస్తే, 100 శాతం అగ్రకుల మహిళలతోనే పార్లమెంటు నింపబడుతుందన్నారు. ఓబీసీ మహిళలు ఒక్కరు కూడా నేటి ధనాధిక్య పెత్తందారీ వర్గ రాజకీయాలలో పాల్గొని, అగ్రకుల మహిళలను ఓడించి, చట్టసభలలో అడుగుపెట్టగలిగే పరిస్థితి లేదన్నారు. అన్ని విధాల బలమైన ఓసి మహిళలతో, బలహీన వర్గాల మహిళలు పోటీ పడలేరని పునరుద్ఘాటించారు. అందుకే ఓబిసి మహిళలకు సబ్-కోటానిస్తూ, సవరణ చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, వెనుకబడిన తరగతుల మహిళలు ఉద్యమించాల్సి వచ్చిందని తెలియజేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, జిల్లా యువజన నాయకులు చల్లా హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, జిల్లాకు సరిపడా యూరియా ఇప్పటికే అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. సోమవారం అధికారులతో, తహసిల్దార్లతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాకు 90వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఆర్.ఎస్.కే స్థాయిలో రైతు ఎంత పంట వేసారు, ఎంత యూరియా అవసరం అవుతుంది, ఎంత యూరియా తీసుకున్నారు, ఎంతవరకు నిల్వ ఉంచారు అనే విషయాలను సమగ్రంగా విశ్లేసించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఎంత వినియోగించాలి, ఎలా వినియోగించాలి అనే విషయాల పై రైతులకు ఆర్.ఎస్.కే సిబ్బంది అవగాహన కలిగించాలని తెల్పారు. ఎరువుల పర్యవేక్షణ కు మండల స్థాయి లో తహసిల్దార్, ఎస్.హెచ్.ఓ, వ్యవసాయ అధికారులను బృందంగా నియమించడం జరిగిందని, వీరు నిత్యం మండలాల్లో పర్యటించి, అక్రమ నిల్వల పై నిఘా ఉంచాలని, ఇప్పటికే విజిలెన్సు వారు కేసులు నమోదు చేస్తున్నారని, మండల ప్రత్యేకాధికారులు మండల బృందాలను సమీక్షించాలని తెలిపారు. అధిక నిల్వలు లేకుండా చూడాలని, ఎరువుల కొరత అనే మాట వినపడకూడదని, ఎరువుల పైగట్టి నిఘా ఉంచాలని సూచించారు.

## వినుకొండలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-వినుకొండ: చీకటి గలపాలెం, శివాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులు పొగాకు పంట సాగు చేయవద్దని ప్రత్యామ్నాయ పంటలైన కంది, ఆముదం నీటివసతివున్న రైతులు మొక్కజొన్న పంటలు సాగు చేసుకోవాలని అన్నారు. కౌలు రైతులు సీసీఆర్ కార్డులు తీసుకొని పంట నమోదు చేయించుకుంటే అన్నదాత సుఖీభవ పథకం క్రింద అర్హత పొంది, రెండు విడతల్లో రూ.10,000 చొప్పున అనగా అక్టోబర్, జనవరి నెలల్లో జమ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణాధికారి ఆరిఫ్, చీకటి గలపాలెం గ్రామ రైతుసేవా కేంద్ర సిబ్బంది అపర్ణ, రైతు సోదరులు పాల్గొన్నారు.

## గ్రోమోర్ దుకాణంలో తనిఖీలు

విశాలాంధ్ర-పొన్నూరు: కలెక్టర్ ఆదేశం మేరకు మంగళవారం పొన్నూరు వ్యవసాయ శాఖ అధికారులతో పాటు తహసిల్దార్ జియావుల్ హక్, పొన్నూరు సిఐ వీరా నాయక్ మండల వ్యవసాయ అధికారి జాయింట్ ఇన్స్పెక్షన్ టీం మండలంలో పొన్నూరు పట్టణం, రూరల్ గ్రామాలలోని ఎరువుల షాపులు, సహకార సంఘాలను తనిఖీ చేశారు. షాపులలో రికార్డులను పరిశీలించి యూరియా డిఏపి నిల్వలను పరిశీలించారు. రైతులకు యూరియా లభ్యత గురించి భరోసా కల్పించడం జరిగినది. అవసరమైన మేరకు యూరియా డిఏపి ఎరువులను రైతు సేవా కేంద్రాల ద్వారా, సహకార సంఘాల ద్వారా సరఫర చేయడం జరుగుతుందని 630 మెట్రిక్ టన్నుల యూరియా, 592 మెట్రిక్ టన్నులు డీఏపీ ఎరువులు మండలానికి కావాలని ఇండెంట్ పెట్టడం జరిగిందని, భవిష్యత్ అవసరాలకు సరిపడా ఎరువులను అందరికీ అందిస్తామని స్థానిక మన గ్రోమోర్ సెంటరు గోడౌనులో కూడా యూరియా స్టాక్ పెట్టిస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రవేట్ డీలర్లకు కూడ యూరియా అందిస్తున్నామన్నారు. రైతులు కూడా నానో యూరియా నానో డీఏపీలను వాడుకోవాలని మంచి దిగుబడులు వస్తాయని తెలియజేయడమైనది. అవసరమైన మేరకు కాంప్లెక్స్ ఎరువులను కూడా వాడుకోవచ్చని వాటిలో కూడా నత్రజని భాస్వరం, పొటాష్ పోషకాలు వున్నాయని రైతులు రెండవ దఫా 20- 20-0-13 గాని 10-26-26 గాని వేసుకోవచ్చని ఇవి అన్ని ప్రైవేట్ డీలర్లు వద్ద అందుబాటులో వున్నాయని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పి మాణిక్యరావు, ఎంపీఈఓ ఎస్ సురేష్ బాబు, రైతులు హాజరైనారు.

# అధికారం అడ్డం పెట్టుకొని బొల్లా అరాచకం

**గొడవలు సృష్టించి టీడీపీ నేతలపై బురద చల్లితే సహించేది లేదు**

**కూటమి నాయకుల హెచ్చరిక**

విశాలాంధ్ర - వినుకొండ : అభివృద్ధిలో బొల్లా బ్రహ్మనాయుడు కనిపిస్తున్నాడని వైసీపీ నాయకుడు, లాయర్ ఎం.ఎన్. ప్రసాద్ మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని, అభివృద్ధిలో కాదు ఐదేళ్ల వైసిపి పాలనలో వినుకొండలో జరిగిన భూ దందాలు, మోసాలు, అక్రమ కేసులు బనాయింపు, అరాచకాలలో బొల్లా బ్రహ్మనాయుడు కని పించాడని వినుకొండ కూటమి నాయకులు లాయర్ సైదారావు, నిశంకర శ్రీనివాసరావు, చికెన్ బాబు, యార్లగడ్డ లెనిన్ కుమార్, లాయర్ సిద్దయ్య, భీమని శ్రీను విమర్శించారు. టిడిపి కార్యాల యంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంఎన్ ప్రసాదు కూటమి ప్రభుత్వంపై, చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, జి డి సి సి బి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావులపై చేసిన విమర్శలను వారు తీవ్రంగా ఖండించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో బ్రహ్మనాయుడు వినుకొండలో అరాచక పాలన సాగించి ఇష్టానుసారంగా దోచుకున్నారని అన్నారు. భూ దందాలు, ఆక్రమణలు, బెదిరింపులు, రౌడీయిజం, దౌర్జన్యాలు చేయడంలో బ్రహ్మనాయుడు కనపడుతున్నాడని అన్నారు. బీసీ నర్సింహారెడ్డి భూమిని కారుచౌకగా కాజేసిన దాంట్లో బ్రహ్మనాయుడు కనపడుతున్నాడని, నరగాయకుంట ఆక్రమణ యత్నంలో, జాలలపాలెం వద్ద ఆయన భూమిని ప్రభుత్వానికి అమ్మి కోట్లు కాజేసిన కుంభకోణంలో, విటంరాజు పల్లి నుండి, కారంపూడి రోడ్డులో దళితుల భూముల కబ్జాలో బ్రహ్మనాయుడు కనబడుతున్నాడని స్పష్టం చేశారు. డాక్టర్ ఎలమందరావు, జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు నేటికీ కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుందని అన్నారు. ఇష్టానుసారంగా ఐదేళ్లు ప్రజలను దోచుకున్న మీరు అభివృద్ధి గురించి మాట్లాడ్డం హాస్యాస్పదమన్నారు. టి. అన్నవరం గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణను బ్రహ్మనాయుడు, కొందరు వైసీపీ నాయకులు రాజకీయ స్వార్థం కోసం కూటమి నాయకుల పై బురద చల్లడం దుర్మార్గమన్నారు. లాయర్ కు ఎక్కువ, గుమస్తాకు తక్కువ అయిన ఎం.ఎన్. ప్రసాద్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని, కూటమినేతలపై విమర్శించే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. రాజకీయ స్వార్థం కోసం మీలో మీరే గొడవలు, ఘర్షణలు, అల్లర్లు సృష్టించి కూటమి నేతలపై విష ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో న్యాయవాదులు నల్లబోతుల రామకోటేశ్వరరావు, ఎలవర్తి శ్రీనివాసరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.